# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 36, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం - 04- జూన్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


భారత విమానయాన రంగంలో

## పెట్టుబడులకు అద్భుత అవకాశాలు: ప్రధాని మోదీ

42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశం



2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ (ఎంఆర్‌ఓ) సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యం

ఆల్ టైమ్ రికార్డ్... హైదరాబాద్‌లో

## రూ.1 లక్ష దాటిన బంగారం ధర

హైదరాబాద్‌లో రికార్డు స్థాయికి చేరిన బంగారం ధరలు



మధ్యాహ్నం 12 గంటలకు రూ.1,00,110కి చేరిన తులం బంగారం

ఏప్రిల్ 22 నాటి రికార్డును అధిగమించిన పసిడి

## తుని రైలు దగ్ధం కేసు... ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం



తుని రైలు దగ్ధం కేసులో అప్పీల్‌కు వెళ్లొద్దని ప్రభుత్వ నిర్ణయం

రైల్వే కోర్టు తీర్పుపై అప్పీల్ ఉత్తర్వులు రద్దుకు ఆదేశం

అప్పీల్ ఫైల్ ఆమోదంపై ప్రభుత్వ ఆరా

## నడిరోడ్డుపై కొట్టే అధికారం

# పోలీసులకు ఎవరిచ్చారు?

### రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పింది

- చంద్రబాబుపై 24 కేసులున్నాయని నడిరోడ్డు మీదకు తీసుకొచ్చి తన్నడం ధర్మమేనా?
- పోలీస్ వ్యవస్థ వికృత రూపానికి తెనాలి ఘటనే సాక్ష్యం
- గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్లంటూ పరువు తీస్తూ కథనాలు ఇచ్చాయి



తెనాలి: రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పిందని.. పోలీస్ వ్యవస్థ





దిగజారిపోయిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెనాలిలో పర్యటించిన ఆయన.. పోలీసుల చేతిలో హింసకు గురైన యువకుల కుటుంబాలను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో చంద్రబాబు పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు. ప్రశ్నించే గొంతులను అణగదొక్కుతున్నారు. మాజీ మంత్రులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు. రెడ్‌బుక్‌తో వేధించి హింసిస్తున్నారు. పోలీస్ వ్యవస్థ వికృత రూపానికి తెనాలి ఘటనే సాక్ష్యం. తెనాలి పోలీసుల చేతిలో దళితులు, మైనారిటీల ముగ్గురు పిల్లలు దెబ్బలు తిన్నారు. రాకేష్ హైదరాబాద్‌లో జొమాటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఆ యువకుడు తెనాలిలోనే ఉండడం లేదు. పాత కేసులో వాయిదా కోసం తెనాలికి వచ్చాడు. రాకేష్‌ను చూడడానికి అతని స్నేహితులు వచ్చారు. వాళ్లు కూడా మంగళగిరి నుంచి వచ్చారు. జాన్ విక్టర్ జూనియర్ అడ్వకేట్. బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం కూడా ఉంది. ఐతా నగర్‌లో సివిల్ డ్రెస్‌లో ఉన్న మిగతా..2లో

ఈనెల 6న జమ్మూకాశ్మీర్‌కు ప్రధాని మోదీ

ఆపరేషన్ సిందూర్ అనంతరం

## తొలిసారి జమ్మూ కాశ్మీర్‌కి

చీనాబ్ రైల్వే బ్రిడ్జిని ప్రారంభించి, ఉగ్రవాదం అణచివేతకు సంబంధించిన కీలక ప్రకటనలు చేయనున్నారు



ఢిల్లీ: ఈనెల 6న ప్రధాని నరేంద్రమోదీ జమ్మూకాశ్మీర్‌లో పర్యటించనున్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఆయన తొలిసారి జమ్మూ కాశ్మీర్ సందర్శించడం. ఈ పర్యటనలో మోదీ చీనాబ్ రైల్వే బ్రిడ్జిని ప్రారంభించి, ఉగ్రవాదం అణచివేతకు సంబంధించిన కీలక ప్రకటనలు చేయనున్నారు. మిగతా..2లో



## దేశంలో 4 వేలు దాటిన యాక్టివ్ కేసులు..

## 24 గంటల్లో ఐదు కొత్త మరణాలు

ఏడాది జనవరి నుంచి దేశంలో 37 మరణాలు

కేరళ అత్యంత ప్రభావితమైన రాష్ట్రంగా కాగా, తరువాత మహారాష్ట్ర, గుజరాత్,ఢిల్లీలో ఉన్నాయి

ఎక్కడెక్కడ రెండు, నాలుగు వరుసలు

| పరిధి | కి.మీ. | వరుసలు |
| --- | --- | --- |
| అనంతపురం- బుగ్గ | 69 | 4 |
| బుగ్గ- గిద్దలూరు | 135 | 4 |
| గిద్దలూరు- వినుకొండ | 110 | 2 |
| వినుకొండ- గుంటూరు | 84.8 | 4 |

- గిద్దలూరు - వినుకొండ మధ్య 110 కి.మీ. 4 వరుసలు చేయడమూ కీలకమే
- అనంతపురం- గుంటూరు హైవేలో ఆ దూరమే డబుల్‌లైన్
- పూర్తిస్థాయిలో విస్తరిస్తే కీలక హైవే అందుబాటులోకి

రాజధాని నుంచి రాయలసీమకు

# రాచమార్గం



అమరావతి: గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో అనంతపురం నుంచి అమరావతి వరకు యాక్సెస్ కంట్రోల్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధమైంది. దానికి కేంద్రం జాతీయ రహదారి సంఖ్యను కూడా కేటాయించింది. తర్వాత వైకాపా ప్రభుత్వం.. ఈ ప్రాజెక్టును పూర్తిగా పక్కనపెట్టింది. దీంతో కేంద్రం ప్రత్యామ్నాయంగా అనంతపురం నుంచి గుంటూరు మిగతా..2లో

## 5న విచారణకు హాజరు కాలేను!

మరో గడువు ఇవ్వాలని కోరిన మాజీ సీఎం కేసీఆర్

5న కేసీఆర్, 6న ఈటల, 9న హరీశ్‌రావులు హాజరుకావాలి

నేడు హైదరాబాద్‌కు ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్



హైదరాబాద్: కాళేశ్వరం బ్యారేజీల్లోని అవకతవకలపై విచారణ చేస్తున్న కమిషన్ ఎదుట ఈ నెల 5న హాజరు కాలేనంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కమిషన్‌కు విన్నవించారు. మరో తేదీన వస్తానని, గడువు ఇవ్వాలని కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్‌ను కోరారు. దీంతో కమిషన్ సానుకూలంగా స్పందించి... ఈ నెల 11న రావాలని సూచించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై న్యాయ విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ మే 19న మాజీ సీఎం కేసీఆర్, నాటి మంత్రులు ఈటల రాజేందర్(ఆర్థిక), తన్నీరు హరీశ్‌రావు(నీటిపారుదల)లకు నోటీసులు పంపింది. 5న కేసీఆర్, 6న ఈటల, 9న హరీశ్‌రావులు హాజరుకావాలని సూచించింది. ఈ క్రమంలో కమిషన్ ఎదుట హాజరై తమ మిగతా..2లో

## ఈ నెల 5న కేబినెట్ సమావేశం..

# కీలక అంశాలపై చర్చ

- ★ రాష్ట్రంలో కొనసాగుతోన్న తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశాలపై చర్చ
- ★ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో విశ్లేషణ
- ★ యువత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలు అంశంపై కూడ కేబినెట్ చర్చ



హైదరాబాద్: రాష్ట్రంలో కొనసాగుతోన్న తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశాలపై చర్చించేందుకు జూన్ 5న కేబినెట్ సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు వేదికకానుంది. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో విశ్లేషణ జరగనుంది. పాత పింఛన్ విధానం, ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీ తదితర అంశాలపై తీసుకునే నిర్ణయాల కోసం ఇది కీలకంగా మారింది. వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల NDSA (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ), విజిలెన్స్ విభాగాలు సమర్పించిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. లోపాల పరిశీలన, బాధ్యుల నిర్ధారణ, తదుపరి చర్యలపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. యువత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలు అంశంపై కూడ కేబినెట్ చర్చించనుంది. ఇందులో భాగంగా యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, స్కిల్లింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలు చర్చకు రానున్నాయి. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర పరిపాలనలో కీలక మలుపులు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో సానుకూల నిర్ణయాలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి.







## రిజిస్ట్రేషన్ బిల్లు-2025 ముసాయిదా విడుదల

1908 రిజిస్ట్రేషన్ చట్టాన్ని భర్తీ చేయడానికి ఏర్పాటు

కొత్త బిల్లు ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం ఆన్‌లైన్ వ్యవస్థకు మద్దతుగా నిలుస్తుంది



బనకచర్ల ప్రాజెక్ట్‌ను

## వ్యతిరేకిస్తున్నాం

- ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నాం
- ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశాం
- గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరణ

## అత్యంత పారదర్శకంగా 'భూభారతి'



- మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తాం
- కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నాం
- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా

### భూభారతి చట్టం తెచ్చాం

ఖమ్మం: రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మిగతా..2లో

# రాజధాని నుంచి రాయలసీమకు రాచమార్గం

మూడవ పేజి తరువాయి



దీంతో కేంద్రం ప్రత్యామ్నాయంగా అనంతపురం నుంచి గుంటూరు వరకు 398.8 కి.మీ. పొడవున ఒక జాతీయ రహదారి-544Dని విస్తరించేందుకు ముందుకొచ్చింది. ఇందులో 288.8 కి.మీ.లను నాలుగు వరుసలుగా విస్తరిస్తుండగా.. మధ్యలో 110 కి.మీ.లను మాత్రం రెండు వరుసలుగానే వదిలేశారు. ఇందుకు కొన్ని సాంకేతిక కారణాలను సాకుగా చూపిస్తున్నారు. దాన్ని కూడా నాలుగు వరుసలుగా విస్తరిస్తే రాజధాని నుంచి రాయలసీమకు రాచమార్గం పడినట్లే.

ఆ భాగం మినహా..

అనంతపురం నుంచి ముచ్చుకోట మీదుగా బుగ్గ వరకు 69 కి.మీ. నాలుగు వరుసలుగా విస్తరిస్తున్నారు. రెండు ప్యాకేజీలుగా రూ.1,600 కోట్లతో ఈ పనులు జరుగుతున్నాయి. బుగ్గ నుంచి కైప మీదుగా గిద్దలూరు వరకు 135 కి.మీ. ప్రస్తుతం రెండు వరుసలుగా ఉండగా, దీన్ని నాలుగు వరుసలుగా విస్తరించేందుకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్) ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఆమోదం తెలిపింది. ఇందులో 15 కి.మీ. రక్షిత అటవీ ప్రాంతం మీదుగా వెళ్తుండగా, దానిని సైతం నాలుగు వరుసలుగా విస్తరించేందుకు క్లియరెన్స్ ఇచ్చింది. దీనికి డీపీఆర్ తయారీకోసం, మరోవైపు భూసేకరణ ఆరంభించారు. గిద్దలూరు నుంచి వినుకొండ వరకు 110 కి.మీ.లను పది మీటర్ల వెడల్పుతో రెండు వరుసలుగా విస్తరించే పనులు 2020లో పూర్తయ్యాయి. అప్పటి నుంచి ఎన్‌హెచ్‌ఏఐ టోల్ వసూలు చేస్తోంది. నాలుగు వరుసలుగా విస్తరించే ప్రతిపాదనపై మాత్రం దృష్టిపెట్టడం లేదు. వినుకొండ నుంచి గుంటూరు వరకు ఉన్న 84.8 కి.మీ.లను నాలుగు వరుసలుగా విస్తరించేందుకు మోర్త్ ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఆమోదం తెలిపింది. దీనికి రూ.2,605 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేస్తున్నారు. మూడు జిల్లాల్లో భూసేకరణ సంబంధించి ల్యాండ్ ప్లాన్ సర్వే కూడా చేపట్టారు. డీపీఆర్ సిద్ధమవుతోంది.

రాష్ట్ర ప్రభుత్వం పట్టుబడితే సాకారం

అనంతపురం - గుంటూరు హైవే నాలుగు వరుసలుగా విస్తరిస్తూ, మధ్యలో 110 కి.మీ. రెండు వరుసలుగా వదిలేయడం సరికాదని, దీనిని కూడా నాలుగు వరుసలు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సి ఉంది. అనంతపురం-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే కల సాకారం కాలేదు. ప్రత్యామ్నాయ రహదారిగా భావిస్తున్న అనంతపురం- గుంటూరు హైవే మొత్తం నాలుగు వరుసలతో ఉండాలని కేంద్రానికి తెలియజేయాలి. బుగ్గ-గిద్దలూరు మధ్య అటవీ ప్రాంతంలో సైతం నాలుగు వరుసల హైవేగా విస్తరణకు సమ్మతించిన కేంద్రం.. గట్టిగా పట్టుబడితే గిద్దలూరు-వినుకొండ మధ్య 110 కి.మీ.లను విస్తరించేందుకూ అంగీకరించొచ్చు. ఒకవేళ గిద్దలూరు- వినుకొండ మధ్య తగినంత వాహన రద్దీ లేదని చెబితే.. ఈ ప్యాకేజీకి అటూ, ఇటూ నాలుగు వరుసలుగా విస్తరిస్తున్నందున ఇందులో కూడా ట్రాఫిక్ పెరుగుతుందనే వాదన బలంగా వినిపించొచ్చు.

శ్రీశైలానికి కీలక రహదారి

శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకు ఉన్న ఏడు ఉమ్మడి జిల్లాల నుంచి భక్తులు ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలం వెళ్లేందుకు గుంటూరు-అనంతపురం హైవే కీలకం. వీరంతా ఈ హైవేలో గుంటూరు, వినుకొండ, త్రిపురాంతకం మీదుగా కుంట వరకు ప్రయాణించి, అక్కడి నుంచి శ్రీశైలానికి వెళ్తారు. 544Dని పూర్తిస్థాయిలో నాలుగు వరుసలుగా విస్తరిస్తే ఈ హైవే మీదుగా వాహనాల్లో శ్రీశైలం వెళ్లే భక్తుల సంఖ్య కూడా మరింత పెరుగుతుంది.

## నడిరోడ్డుపై కొట్టే అధికారం
# పోలీసులకు ఎవరిచ్చారు?

మొదటి పేజి తరువాయి



ఐతా నగర్‌లో సివిల్ డ్రెస్‌లో ఉన్న కానిస్టేబుల్ ఎవరితో గోవడ పడుతుంటే ఈ యువకులు అడ్డుకున్నారు. గొడవపడుతున్న కానిస్టేబుల్‌ను వీళ్లు ప్రశ్నించారు. కేవలం కానిస్టేబుల్‌ను ప్రశ్నించడం వీళ్లు చేసిన తప్పా?. ఏప్రిల్ 24న కానిస్టేబుల్‌ను యువకులు ప్రశ్నించారు. 25న పోలీసులు మంగళగిరి వెళ్లి జాన్ విక్టర్, కరీముల్లాను కొట్టుకుంటూ తీసుకొచ్చారు. తెనాలి పీఎస్‌లో కూడా పడేసి కొట్టారు. ఏప్రిల్ 26న ఐతానగర్‌లో నడిరోడ్డు మీద పడేసి ముగ్గురిని చితకబాదారు. కొట్టొద్దని వేడుకున్నా పోలీసులు వదల్లేదు. యువకుల పరువు ప్రతిష్టలతో ఆడుకుంటూ పడేసికొట్టారు. విక్టర్ జేబులో కత్తి పోలీసులే పెట్టారు. ఈ వ్యవహారంలో తెనాలి టూటౌన్ సీఐ, మరో పీఎస్ సీఐ కూడా ఉన్నారు. ఇద్దరూ వీఆర్వో సమక్షంలో పంచనామా రాసుకున్నారు. అరెస్ట్ చేసిన వాళ్లను సకాలంలో కోర్టు ముందు ప్రవేశపెట్టలేదు. ఇది చట్టాన్ని ఉల్లంఘించడం కాదా? అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఈ ఘటన జరిగిన తర్వాతే ముగ్గురి మీద రౌడీషీట్ తెరిచారు. పోలీసులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారనేది అర్థమవుతోంది. పోలీసులే తీర్పులు ఇస్తున్నారు. జరుగుతున్నది అన్యాయం అని తెలిసి కూడా.. ఎల్లో మీడియా బ్యాచ్ దారుణంగా కథనాలు ఇచ్చింది. గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్లంటూ పరువు తీస్తూ కథనాలు ఇచ్చాయి. కేసులు ఎవరి మీదా అయినా ఉండొచ్చు. ఆ వ్యహారాన్ని కోర్టులు చూసుకుంటాయి. చంద్రబాబుపై 24 కేసులున్నాయని నడిరోడ్డు మీదకు తీసుకొచ్చి తన్నడం ధర్మమేనా?. పోలీసులే చట్టాన్ని ఉల్లంఘిస్తారా?. ఇలా చేసే నైతికత పోలీసులకు ఉందా? ఇది ధర్మమేనా?. పరువు, ప్రతిష్టలు తీసే హక్కు పోసులకు ఉందా?. నడిరోడ్డుపై కొట్టే హక్కు పోలీసులకు ఎవరిచ్చారు? పోయిన ఆ కుటుంబాల పరువును ఎవరు తీసుకొస్తారు? అని జగన్ ప్రశ్నించారు.

## భారత విమానయాన రంగంలో
# పెట్టుబడులకు అద్భుత అవకాశాలు: ప్రధాని మోదీ

దిల్లీ: వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ (ఎంఆర్‌ఓ) సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రపంచ వాయు రవాణా పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టుబడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. "ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్‌దే. భారత్‌ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్‌గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్‌గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది. మా వేగం సరైంది.. అందువల్ల మేం శరవేగంగా ముందుకు దూసుకెళ్లడాన్ని కొనసాగిస్తాం" అన్నారు. ప్రపంచ స్థాయి విమానాశ్రయాల్లో భారత్ పెట్టుబడులు పెడుతోందన్న ప్రధాని.. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 162కి పెరిగిందన్నారు. ఉడాన్ పథకం విజయవంతం కావడం భారత పౌర విమానయాన రంగంలో ఒక సువర్ణాధ్యాయమని చెప్పారు.

## ఆల్ టైమ్ రికార్డ్... హైదరాబాద్‌లో
# రూ.1 లక్ష దాటిన బంగారం ధర

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్నాయి. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర ఏకంగా రూ.1,00,110 కి చేరింది. ఇది బంగారం ధరల చరిత్రలోనే అత్యధికమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. గతంతో పోలిస్తే ఇది గణనీయమైన పెరుగుదల అని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 22వ తేదీన 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,015 వద్ద గరిష్ఠ స్థాయిని తాకింది. ఇప్పుడు ఆ రికార్డును కూడా అధిగమించి పసిడి ధర కొత్త శిఖరాలకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు పెరగడం, డాలర్‌తో రూపాయి మారకం విలువలో చోటుచేసుకుంటున్న హెచ్చుతగ్గులు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, సరఫరా-డిమాండ్ మధ్య ఉన్న వ్యత్యాసం, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ అనిశ్చిత పరిస్థితులు వంటి అంశాలు బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కారణంగా బంగారం కొనుగోళ్లు పెరిగాయి. అంతేకాకుండా, చాలామంది బంగారాన్ని దీర్ఘకాలిక సురక్షితమైన పెట్టుబడిగా భావించడం కూడా అధిక కొనుగోళ్లకు కారణమైంది.

# తుని రైలు దగ్ధం కేసు... ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి: తుని రైలు దగ్ధం కేసుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన స్పష్టత ఇచ్చింది. ఈ కేసులో రైల్వే కోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీల్‌కు వెళ్లకూడదని ప్రభుత్వం నిశ్చయించింది. కేసును మళ్లీ తిరగదోడే ఉద్దేశం తమకు ఎంతమాత్రం లేదని సర్కార్ తేల్చిచెప్పింది. ఈ కేసులో హైకోర్టులో అప్పీల్ చేయాలంటూ జారీ అయిన ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వం ఉన్నతాధికారులను ఆదేశించింది. అంతేకాకుండా, ఏ స్థాయిలో, ఎవరి ఆమోదంతో ఈ అప్పీల్ ఫైల్ ముందుకు నడిచిందనే విషయంపై సమగ్రంగా ఆరా తీయాలని కూడా ప్రభుత్వం సూచించినట్లు తెలిసింది. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం, ఆర్పీజీ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ చేసిన ప్రతిపాదనల ఆధారంగానే అప్పీల్ కోసం గతంలో ఉత్తర్వులు వెలువడినట్లు ప్రభుత్వం గుర్తించింది. భవిష్యత్తులో ఇటువంటి చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని ప్రభుత్వం నుంచి అధికారులకు స్పష్టమైన హెచ్చరికలు జారీ అయ్యాయి. ఇటువంటి ప్రతిపాదనలు, చర్యల విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఉన్నతస్థాయి నుంచి ఆదేశాలు వెళ్లినట్లు సమాచారం. అప్పీల్‌కు వెళ్లాలన్న పాత ఉత్తర్వులను రద్దు చేస్తూ అధికారికంగా జీవో త్వరలోనే వెలువడనుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ తాజా నిర్ణయంతో తుని కేసుకు సంబంధించి కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు తెరపడినట్లయింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నాం

హైదరాబాద్: గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించకుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ఈనెల 6న జమ్మూకాశ్మీర్‌కు ప్రధాని మోదీ
## ఆపరేషన్ సిందూర్ అనంతరం
# తొలిసారి జమ్మూ కాశ్మీర్‌కి

మొదటి పేజి తరువాయి



కాగా, ఇప్పటికే కేంద్ర మంత్రులు అమిత్ షా, రామ్మోహన నాయుడు, అలాగే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జమ్మూకాశ్మీర్‌లోని సరిహద్దు ప్రాంతాలలో పర్యటించిన విషయం తెలిసిందే.ఇక ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా జమ్మూకాశ్మీర్‌లో పర్యటించారు.పాకిస్థాన్ మద్దతుతో జరిగిన దాడుల్లో దెబ్బతిన్న నివాసాలను పరిశీలించారు. దాడిలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా భారత్ ప్రభుత్వం పాకిస్థాన్‌పై పలు కఠిన చర్యలు తీసుకుంది.వాటిలో ముఖ్యంగా సింధు నదీ జలాల ప్రవాహాన్ని నిలిపివేయడం, పాకిస్థాన్‌కు ఇచ్చిన వీసాలను రద్దు చేయడం, అటారీ సరిహద్దును మూసివేయడం ఉన్నాయి.

# అత్యంత పారదర్శకంగా 'భూభారతి'

మొదటి పేజి తరువాయి



ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.

# 5న విచారణకు హాజరు కాలేను!

మొదటి పేజి తరువాయి



ఈ క్రమంలో కమిషన్ ఎదుట హాజరై తమ బాణీ వినిపించేందుకు కేసీఆర్, హరీశ్‌రావులు సన్నద్ధమయ్యారు. ఒకటికి రెండుసార్లు వారిద్దరూ సమావేశమై విచారణలో వివరించాల్సిన అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ఇంతలో కేసీఆర్ విచారణకు మరో తేదీని కోరారు. మరోవైపు కాళేశ్వరం విశిష్టతను పార్టీ శ్రేణులకు, ప్రజలకు తెలియజేయాలని భారాస నిర్ణయించింది. అందులో భాగంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మీడియాకు తెలంగాణభవన్‌లో హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చేందుకు నిర్ణయించగా చివరి సమయంలో వాయిదా వేశారు. నేడు హైదరాబాద్‌కు జస్టిస్ ఘోష్: కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ బుధవారం సాయంత్రం కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. ఐదు నుంచి మలిదశ విచారణ ప్రక్రియను ప్రారంభించనున్నారు.

# డాలస్‌లో మహాత్ముడికి నివాళులర్పించిన కేటీఆర్



హైదరాబాద్: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అమెరికా పర్యటన కొనసాగుతోంది. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచవ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్ (ఇర్వింగ్)లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశంలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు. డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు అనుమతులు ఇచ్చిన నగర అధికారులు, దాతలు, కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా డాలస్ సందర్శనకు వచ్చినవారు ఈ గాంధీ స్మారకస్థలిని సందర్శిస్తూనే ఉన్నారని చెప్పారు. అనంతరం కేటీఆర్‌ను బోర్డు సభ్యులు రావు కల్వాల, బీఎన్ రావు, తైయాబ్ కుండావాలా, మురళి వెన్నం, రాజేంద్ర వంకావాలా, అనంత్ మల్లవరపు, వినోద్ ఉప్పు, షబ్నం మాడ్గిల్‌తో కలిసి డా.ప్రసాద్ తోటకూర ఘనంగా సన్మానించారు. వందలాది ప్రవాస భారతీయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కోపెల్ సిటీ కౌన్సిల్ మెంబర్ రమేశ్ ప్రేమ్ కుమార్, ఎన్ఆర్ఐ భారాస అమెరికా విభాగం అధ్యక్షుడు తన్నీరు మహేశ్, ఎన్ఆర్ఐ భారాస గ్లోబల్ కన్వీనర్ బిగాల మహేశ్, నేతలు ఎల్.రమణ, తాతా మధు, గ్యాదరి బాలమల్లు, నవీన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, పాడి కౌశిక్‌రెడ్డి, కర్నె ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, బాల్క సుమన్, గువ్వల బాలరాజు, గండ్ర వెంకటరమణారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, గాదరి కిశోర్, క్రాంతి కిరణ్, పైలట్ రోహిత్‌రెడ్డి, కోరుకంటి చందర్, నోముల భగత్, బానోతు చంద్రావతి, గండ్ర జ్యోతి, దామోదర్, జాన్సన్ నాయక్, అమరేందర్‌రెడ్డి, రఘువీర్‌సింగ్, యుగంధర్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, అభిలాష్ రంగినేని, సోమ ఉపేందర్‌రెడ్డి, వంశీరెడ్డి, అరవింద్‌రావు తక్కెళ్లపల్లి తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో 4 వేలు దాటిన యాక్టివ్ కేసులు..
# 24 గంటల్లో ఐదు కొత్త మరణాలు

ఢిల్లీ: మంగళవారం (జూన్ 3, 2025) విడుదల చేసిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, భారతదేశంలో యాక్టివ్ కొవిడ్-19 కేసులు 4,000 మార్కును దాటాయి, కేరళ అత్యంత ప్రభావితమైన రాష్ట్రంగా కాగా, తరువాత మహారాష్ట్ర, గుజరాత్,ఢిల్లీలో ఉన్నాయి. మంగళవారం (జూన్ 3, 2025) విడుదల చేసిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, భారతదేశంలో యాక్టివ్ కొవిడ్-19 కేసులు 4,000 మార్కును దాటాయి, కేరళ అత్యంత ప్రభావితమైన రాష్ట్రంగా కాగా, తరువాత మహారాష్ట్ర, గుజరాత్,ఢిల్లీలో ఉన్నాయి. దేశంలో 4,026 యాక్టివ్ కేసులు ఉన్నాయి మరియు గత 24 గంటల్లో ఐదు కొత్త మరణాలు నమోదయ్యాయి. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 37 మరణాలు సంభవించాయి. మే 22 నాటికి దేశంలో 257 మంది యాక్టివ్ రోగులు ఉన్నారు. మే 31 నాటికి ఈ సంఖ్య 3,395కి, ఆ తర్వాత 4,026 కేసులకు పెరిగింది. ప్రస్తుతం కేరళలో 1,416 యాక్టివ్ కేసులు ఉన్నాయి, దేశంలో అత్యధికంగా మహారాష్ట్ర 494, గుజరాత్ 397, ఢిల్లీలో 393 కేసులు ఉన్నాయి. గత 24 గంటల్లో ఐదు మరణాలు - కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఒక్కొక్కటి, మహారాష్ట్రలో రెండు మరణాలు సంభవించాయని డేటా తెలిపింది. దేశంలో కొవిడ్-19 పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని, ఇన్ఫెక్షన్ల తీవ్రత తక్కువగా ఉందని, చాలా మంది రోగులు ఇంటి సంరక్షణలో ఉన్నారని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రభుత్వ ఆరోగ్య అధికారులు తెలిపారు. ప్రస్తుత కేసుల పెరుగుదలకు దారితీసిన వైవిధ్యాలు తీవ్రమైనవి కావని, అవి ఓమిక్రాన్ యొక్క ఉప వైవిధ్యాలు మాత్రమేనని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బెహ్ల్ సోమవారం పేర్కొన్నారు. అప్రమత్తంగా ఉండాలి కానీ ఆందోళన చెందడానికి ఎటువంటి కారణం లేదు" అని డాక్టర్ బెహ్ల్ అన్నారు.

## భారత్‌తో వాణిజ్య ఒప్పందం
# ఎంతో దూరంలో లేదు: అమెరికా

భారత్-అమెరికా : భారతదేశం-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం త్వరలోనే ఖరారయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న సుంకాల ప్రతిష్టంభన నేపథ్యంలో చర్చలు ఊపందుకున్నాయని, రెండు దేశాలకూ ఆమోదయోగ్యమైన ఉమ్మడి ప్రయోజనాలపై ఏకాభిప్రాయం కుదిరిందని అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ ఆశాభావం వ్యక్తం చేశారు. వాషింగ్టన్‌లో జరిగిన యూఎస్-ఇండియా వ్యూహాత్మక భాగస్వామ్య వేదిక (యూఎస్ఐఎస్‌పీఎఫ్) ఎనిమిదో వార్షిక సదస్సులో పాల్గొన్న లుట్నిక్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం సమీప భవిష్యత్తులోనే కుదురుతుందని మీరు ఆశించవచ్చు" అని అన్నారు. ట్రంప్ ప్రభుత్వం వాణిజ్య ఒప్పందాలను వేగవంతం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలకు ఈ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, వాణిజ్య లోటుకు కారణమవుతున్నాయన్న ఆరోపణలతో భారత్ సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, చైనా మినహా ఇతర దేశాలపై ఈ సుంకాలను జులై 8 వరకు 90 రోజుల పాటు నిలిపివేశారు. ఈ నేపథ్యంలో తమ వస్తువులపై అమెరికా విధించిన 26 శాతం అదనపు సుంకం నుంచి భారత్ పూర్తి మినహాయింపు కోరుతోంది. ఈ నేపథ్యంలో జులై 8 లోపు మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసుకునేందుకు ఇరు దేశాలు ప్రయత్నిస్తున్నాయని వార్తలు వస్తున్న తరుణంలో లుట్నిక్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిన్న భారత వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ భారత్, అమెరికా పరస్పరం ఒకరి వ్యాపారాలకు మరొకరు ప్రాధాన్యంతో కూడిన మార్కెట్ ప్రవేశం కల్పించాలని కోరుకుంటున్నాయని, ఇరు దేశాల బృందాలు ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. కాగా, ప్రతిపాదిత మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు అమెరికా అధికారుల బృందం ఈ వారం భారత్‌లో పర్యటిస్తోంది. గత నెలలో, భారత ప్రధాన సంప్రదింపుల అధికారి, వాణిజ్య విభాగం ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ వాషింగ్టన్‌లో నాలుగు రోజుల పర్యటన ముగించారు. వాణిజ్య చర్చలకు మరింత ఊతమిచ్చేందుకు వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ కూడా ఇటీవల వాషింగ్టన్‌లో పర్యటించారు.

## ఎంత నష్టం జరిగిందన్నది కాదు...
## ఎలాంటి ఫలితాలు సాధించామన్నదే ముఖ్యం
# త్రివిధ దళాధిపతి అనిల్ చౌహాన్

ఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ సమయంలో కొన్ని యుద్ధ విమానాలను కోల్పోయినట్లు అంగీకరించిన కొద్ది రోజులకే, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. నికార్సయిన సైనిక దళాలు ఎదురుదెబ్బలు లేదా నష్టాల వల్ల ప్రభావితం కావని ఆయన స్పష్టం చేశారు. యుద్ధంలో నష్టాల కంటే ఫలితాలే ముఖ్యమని నొక్కిచెప్పారు. సావిత్రిబాయి ఫులే పుణే విశ్వవిద్యాలయంలో 'భవిష్యత్ యుద్ధాలు - యుద్ధరీతులు' అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాసం ఇస్తూ జనరల్ చౌహాన్ ఈ వ్యాఖ్యలు చేశారు. "వృత్తిపరమైన దళాలు ఎదురుదెబ్బలు లేదా నష్టాల వల్ల ప్రభావితం కావని నేను భావిస్తున్నాను. యుద్ధంలో ఎదురుదెబ్బలు తగిలినప్పటికీ, మనోధైర్యం ఉన్నతంగా ఉండటం చాలా ముఖ్యం. పరిస్థితులకు తగ్గట్టుగా మారగలగడం అనేది వృత్తిపరమైన సైనిక శక్తికి ముఖ్యమైన లక్షణం. ఏం తప్పు జరిగిందో అర్థం చేసుకోగలగాలి, తప్పును సరిదిద్దుకుని మళ్ళీ ప్రయత్నించాలి. భయంతో కూర్చోకూడదు" అని అన్నారు. పాకిస్థాన్ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసే క్రమంలో, మే 7న జరిగిన ప్రతిఘటనలో భారత్ కొన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందని జనరల్ చౌహాన్ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే. ఆ నష్టం తర్వాత భారత దళాలు తమ వ్యూహాలను మార్చుకుని, సరిహద్దుకు ఆవల ఉన్న పాక్ వైమానిక స్థావరాలకు భారీ నష్టాన్ని కలిగించాయని ఆయన వివరించారు. "మే 7న, ఆరంభ దశలో నష్టాలు జరిగాయని నేను చెప్పగలను" అని జనరల్ చౌహాన్ గతంలో పేర్కొన్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఘటన ఆధునిక ప్రపంచానికి ఆమోదయోగ్యం కాదని ఆయన తీవ్రంగా ఖండించారు. "పహల్గామ్‌లో జరిగింది బాధితుల పట్ల తీవ్రమైన క్రూరత్వం. ఎందుకంటే వారందరినీ వారి కుటుంబ సభ్యులు, పిల్లల ముందే తలపై కాల్చి చంపారు. మతం పేరుతో వారిని కాల్చిచంపడం ఈ ఆధునిక ప్రపంచానికి ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. పాశ్చాత్య దేశాలు ఒకటి లేదా రెండు ఉగ్రవాద చర్యలను ఎదుర్కొని ఉండవచ్చు. కానీ భారత్ అత్యధిక ఉగ్రవాద దాడులకు గురైంది, దాదాపు 20,000 మంది ప్రాణాలు కోల్పోయారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని, అది కొనసాగుతోందని సీడీఎస్ చౌహాన్ స్పష్టం చేశారు. "ఇది శత్రుత్వాల తాత్కాలిక విరమణ మాత్రమే. మనం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది," అని ఆయన అన్నారు. పాకిస్థాన్ విషయానికొస్తే, నేను రెండు అంచనాలు వేయగలను. ఒకటి, వారు చాలా దూరం నుంచి వేగంగా ఆయుధాలను కోల్పోతున్నారు, ఇది మరికొంత కాలం కొనసాగితే, వారు మరింత నష్టపోయే అవకాశం ఉందని వారు భావించి ఉండవచ్చు, అందుకే వారు కాల్పుల విరమణకు ప్రతిపాదించి ఉంటారు" అని జనరల్ అనిల్ చౌహాన్ విశ్లేషించారు.

# 24 గంటల్లో 1,430 ఉక్రెయిన్ సైనికులు హతం: రష్యా

రష్యా-ఉక్రెయిన్ : ఒక వైపు రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం చర్చలకు సన్నాహాలు జరుగుతున్నప్పటికీ మరోవైపు ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. గత 24గంటల్లో ఉక్రెయిన్‌పై తమ బలగాలు చేసిన దాడుల్లో 1,430 మందికి పైగా ఆ దేశ సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కీవ్‌లో డ్రోన్లు, క్షిపణులు, సాయుధ పోరాట వాహనాలు, ఫిరంగి తుపాకులను ధ్వంసం చేశామన్నారు. మరో వైపు మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధంలో తమ సైన్యం దాదాపు 1 మిలియన్ రష్యన్ సైనికులను హతమార్చిందని ఉక్రెయిన్ సాయుధ దళాల జనరల్ స్టాఫ్ ఆఫీస్ ప్రకటించింది. యుద్ధంలో మొత్తం 9,90,800 మంది రష్యన్ సైనికులు మరణించారని..అందులో 1,100 మంది సైనికులు గత 24 గంటల్లో మరణించారని పేర్కొంది. తమ దాడుల్లో రష్యా 10,881 ట్యాంకులు, 22,671 సాయుధ పోరాట వాహనాలు, 50,607 ఇంధన ట్యాంకులు, 28,623 ఫిరంగి వ్యవస్థలు, 1,402 బహుళ ప్రయోగ రాకెట్ వ్యవస్థలు, 1,176 వైమానిక రక్షణ వ్యవస్థలు, 384 విమానాలు, 41 యుద్ధ విమానాలు, 336 హెలికాప్టర్లు, 38,748 డ్రోన్లు, 28 నౌకలు, ఒక జలాంతర్గామిని కోల్పోయిందని ఉక్రెయిన్ జనరల్ స్టాఫ్ తెలిపారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య సోమవారం తుర్కియేలోని ఇస్తాంబుల్‌లోని సిరగాన్ ప్యాలెస్‌లో తుర్కియే విదేశాంగశాఖ మంత్రి హకన్ ఫిదాన్ అధ్యక్షతన సోమవారం రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. కాల్పుల విరమణ షరతులపై వారు చర్చించారు. అవి ఫలితమిచ్చినట్లు ఏ వర్గమూ ప్రకటించలేదు. ఈ చర్చలకు ముందు ఉక్రెయిన్ రష్యాపై అతిపెద్ద దాడి చేయడం గమనార్హం. దీనికి ప్రతిగా మాస్కో సైతం ఉక్రెయిన్‌లో 1,000 కిలోమీటర్ల దూరం వెళ్లి.. 472 డ్రోన్‌లతో విరుచుకుపడింది.

# రిజిస్ట్రేషన్ బిల్లు-2025 ముసాయిదా విడుదల

ఢిల్లీ: దేశవ్యాప్తంగా ప్రాపర్టీ డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లను ఆధునీకరించేందుకు ఉద్దేశించిన రిజిస్ట్రేషన్ బిల్లు-2025 ముసాయిదాను కేంద్రం ఆవిష్కరించింది. ఈ ప్రతిపాదిత చట్టం సమకాలీన డిమాండ్లకు సరిపోని నాటి 1908 రిజిస్ట్రేషన్ చట్టాన్ని భర్తీ చేయడానికి ఏర్పాటు చేశారు. కొత్త బిల్లు ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం ఆన్‌లైన్ వ్యవస్థకు మద్దతుగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. తద్వారా బ్యూరోక్రసీ, మధ్యవర్తుల అవసరం తగ్గనుంది. ప్రాపర్టీ డాక్యుమెంటేషన్‌పై ఆధారపడిన ఆర్థిక లావాదేవీలు, చట్టపరమైన నిర్ణయాలు, పరిపాలనా సేవలను క్రమబద్ధీకరించే విస్తృత ప్రయత్నంలో భాగంగా ఈ చర్యలు చేపట్టారు. భూ దందాల్లోనే కాకుండా వివిధ ఆర్థిక, చట్టపరమైన కార్యకలాపాల్లో కూడా ప్రాపర్టీ డాక్యుమెంట్లు కీలక పాత్ర పోషిస్తున్నందున ఈ మార్పులు ప్రాధాన్యత చోటుచేసుకుంటున్నాయి. 1908 రిజిస్ట్రేషన్ చట్టం ఆన్‌లైన్ డాక్యుమెంట్ నిర్వహణ, డిజిటల్ ఐడెంటిటీ వెరిఫికేషన్ వంటి ఆధునిక అవసరాలకు అనుగుణంగా రూపొందించబడలేదు. ఈ వెసులుబాట్లు టెక్నాలజీ పెరుగుతున్న ఈ రోజుల్లో అత్యవసరంగా మారాయి. ప్రాపర్టీ డాక్యుమెంట్లు ఇప్పుడు కేవలం భూ దందాలకు మాత్రమే కాకుండా వివిధ ఆర్థిక, చట్టపరమైన కార్యకలాపాలకు కీలకంగా మారుతున్నాయి. అనేక రాష్ట్రాలు ఇప్పటికే ఆన్‌లైన్ అప్‌లోడలు, ఆధార్ ఆధారిత ధ్రువీకరణను అమలు చేస్తున్నాయి. అందుకు అనుగుణంగా దేశం అంతటా స్థిరమైన, విశ్వసనీయమైన వ్యవస్థను స్థాపించడానికి కొత్త చట్టం అవసరమని భావిస్తున్నారు. ఈ ఏకరూపత పౌరులందరికీ సమర్థవంతమైన, సురక్షితమైన ఆస్తి రిజిస్ట్రేషన్ ప్రక్రియలకు అవకాశం కల్పిస్తుందని భావిస్తున్నారు.

ప్రతిపాదిత అంశాలు..

గృహ కొనుగోలుదారులకు ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత అందుబాటులోకి తీసుకురావడం, సమర్థవంతంగా నిర్వహించడం కొత్త బిల్లులోని ప్రధానాంశాల్లో ఒకటి. ప్రతిపాదిత విధానంలో పౌరులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు పదేపదే వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆస్తి పత్రాలను డిజిటల్‌గా నమోదు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా పేపర్ వర్క్ తగ్గుతుందని, ప్రక్రియలను వేగవంతం చేస్తుందని, మధ్యవర్తులపై ఆధారపడటాన్ని పరిమితం చేస్తుందని భావిస్తున్నారు. ఆస్తుల లావాదేవీలకు డిజిటల్ రికార్డులను తప్పనిసరి చేయడం ద్వారా చట్టపరమైన రక్షణ పెరుగుతుంది. ఈ చర్యతో అమ్మకం ఒప్పందాలు, తనఖా పత్రాలు, సేల్ సర్టిఫికేట్లు వంటి కీలక డాక్యుమెంట్ల చట్టబద్ధత మెరుగుపడుతుందని భావిస్తున్నారు. డిజిటల్-ఫస్ట్ విధానాన్ని అవలంబించడం ద్వారా, ఆస్తి లావాదేవీలను మరింత పారదర్శకంగా, సురక్షితంగా చేయడమే ఈ బిల్లు లక్ష్యం.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీవో సుజాత



బుక్కరాయసముద్రం ( జనం రిపోర్టర్ ) : మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ నీలంపల్లి గ్రామంలో జరుగుతున్నటువంటి పనులను ఏపీవో సుజాత పరిశీలించారు. కూలీలు ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను ఉపయోగించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు మండల కేంద్ర ప్రజలు పట్టణవాసులు ఇతర రాష్ట్రాలకు వలస పోకుండా కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ జాతీయ ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టి కూలీలు ఇతర ప్రాంతాలకు పోకుండా అడ్డుకట్టు వేసిందన్నారు. మాస్టర్ లో ఉన్నటువంటి శ్రామికుల వివరాలను తోటి శ్రామికులకు చదివి వినిపించారు. అవినీతి అక్రమాలకు ఎవరు పాల్పడకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## ధనార్ధనే ధ్యేయంగా పనిచేస్తున్న ఏ.డి. అర్చన, జి రవితేజ ల మీద చర్యలు తీసుకోండి... సులోచన రాణి..



జూన్ 3 పొదిలి ( జనం రిపోర్టర్ ) : ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి అర్చన సీనియర్ సహాయకులు మరియు దివ్యాంగుల బాలురవసతిగృహం ఇన్చార్జి వార్డెన్ జి రవితేజ గార్ల వలన దివ్యాంగులు ఏ విధంగా నష్టపోతున్నారో ఒకసారి పరిశీలిద్దాంప్రకాశం జిల్లాలో దివ్యాంగులు గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు పొందాలంటే అవి వారికి చేరడానికి తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుంది గత సంవత్సర కాలం నుండి అర్హులైన దివ్యాంగులకు ఇచ్చే ట్రై సైకిల్లు తయారీని నిలుపుదల చేశారు కారణం కాంట్రాక్టర్ కు అసిస్టెంట్ డైరెక్టర్ కు ఆర్థికపరమైన సమస్యలు వచ్చాయని పలువురు దివ్యంగుల ఆరోపిస్తున్నారు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళితే వారు మరల అసిస్టెంట్ డైరెక్టర్ గారి కె ఆ అర్జీని పంపి సమస్య ను పరిష్కరించమని చెప్పినా సంవత్సర కాలంగా ఆ సమస్య తీరలేదు ఇటీవల జాయింట్ కలెక్టర్ గారి దృష్టికి ట్రై సైకిల్ తయారీ నిలుపుదల చేశారని చెబితే వెంటనే స్పందించి అసిస్టెంట్ డైరెక్టర్ గారికి గత కాంట్రాక్ట్ ను రద్దుచేసి కొత్తగా టెండర్ను పిలవాలని ఆదేశించిన ఏడి గారు పట్టించుకోలేదు అలాగే ఒంగోలు సంతపేటలోని దివ్యాంగుల బాలుర వసతి గృహంలో సిబ్బంది ఎక్కువ విద్యార్థుల సంఖ్య తక్కువ సమస్యలు ఎక్కువ కావునా ఏపీ దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ గారు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయమని ఆదేశించి నెలలు గడుస్తున్న నేటికీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తున్నారు ఉన్న విద్యార్థులు 25 మంది ఉంటే 40 మందికి పైగా ఉన్నారని అక్రమంగా బిల్లులు పెట్టి కొంతమంది డోనర్స్ దగ్గర సుమారు 50 మందికి పలు విధాలుగా సహాయం పొందుతూ చేయకుండా దానిని రిజిస్టర్ లో నమోదు చేయకుండా దివ్యాంగులను అడ్డం పెట్టుకుని ధనార్జనే ధ్యేయంగా అసిస్టెంట్ డైరెక్టర్,ఇన్చార్జి వార్డెన్ జి రవితేజ లు ప్రవర్తిస్తున్నారుదివ్యాంగులు రుణాలు పొందాలంటే %బుఅఐ% కార్డు లు కచ్చితంగా ఉండాల్సిందే కానీ అవి దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు సకాలంలో పంపిణీ చేయకపోవడంతో పలువురు దివ్యాంగులు తీవ్రంగా నష్టపోతున్నారు దివ్యాంగులను అడ్డం పెట్టుకొని పలు పథకాలను ఆదాయ వనరులుగా మార్చుకొని దివ్యాంగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు త్వరలో అన్ని విషయాలను ఆధారాలతో సహా ఏపీ ముఖ్య మంత్రివర్యులు మరియు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నాం ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే దివ్యాంగుల అభివృద్ధికి అధికారులు తోడ్పాటు అందించాలని కోరుకుంటున్నాముఈ కార్యక్రమంలోనవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా,మదర్ తెరిసా దివ్యాంగుల సేవాసమితి అధ్యక్షులు సయ్యద్ అమీర్ హంజా,దివ్యాంగుల జిల్లా నాయకులు రాజేష్ పసుమర్తి,రాపూరి రాంబాబు,ధనావత్ వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## "మనం ఉన్నంత వరకూ, సేవ కొనసాగుతుంది" మేము సైతం కార్యక్రమంలో కానుకగా ఓ మధుర మధుర స్పర్శ



పొదిలి ( జనం రిపోర్టర్ ) : దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ అధ్వర్యంలో నడుస్తున్న "మేము సైతం" కార్యక్రమం, ఈ కాలంలో మానవతను ప్రతిబింబించే గొప్ప ఉదాహరణగా నిలుస్తోంది. వివాహాది శుభకార్యాలయాల్లో వృధా అవుతున్న ఆహారాన్ని సద్వినియోగం చేస్తూ, నిరుపేదలకు, వృద్ధులకు నిత్య భోజనం అందించడం ద్వారా ఒక సమాజ బాధ్యతను చేవగా మోస్తోంది. ఈ శ్రేణిలో, ఈరోజు శ్రీశైలం సున్నిపెంటకి చెందిన కనకం రాములు గారి వర్ధంతి సందర్భంగా, వారి ఆత్మకు శాంతి చేకూరాలనే పవిత్ర ఉద్దేశంతో, కనకం రాములు గారి కుటుంబ సభ్యులు పూనుకుని, నలుగురు నిరుపేదలకు భోజనం అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా, అందించిన భోజనం పొదిలి కాలేజీ రోడ్డులోని ప్రాంతాల్లో తిరుగుతున్న నిరుపేదలకు పంపిణీ చేయబడింది. ఆహారాన్ని అందుకున్న వారు, రాములు గారి కుటుంబానికి దీవెనలు పలికారు. "ఇంత చల్లగా ఆహారం ఇచ్చిన మీలాంటి వారు ఎప్పుడూ ఆనందంగా ఉండాలి" అంటూ మనసారా ఆశీర్వాదాలు చేశారు. ఈ సందర్భంగా కనకం రాములు గారి కుటుంబ సభ్యులు చూపిన ఆదర్శం నిజంగా ప్రశంసనీయం. వారి ఉదాత్త హృదయం, దాతృత్వం, మరియు సేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలవాలి. ఒక సాధారణ రోజున, ఒక అమూల్య సేవా క్షణంగా మార్చిన మీ కుటుంబానికి దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతుంది. సేవ చేస్తూ, దీవెనలు పొందే జీవితం అత్యుత్తమమైనది. కనకం రాములు గారి కుటుంబం చూపిన మార్గం, సమాజంలో మరింత మంచి మార్పుకు పునాది అవుతుంది.

# జనసేన భరోసా...





గుంటూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ జనసైనికుడు క్రియాశీలక సభ్యుడు చల్ల శివ శంకర్ రావు ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో అతని కాలు పూర్తిగా తీసివేయడం జరిగినది పవన్ కళ్యాణ్ గారి ఆదేశానుసారం జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గారి చేతుల మీదగా వారికి 2,50,000/- రూపాయల చెక్కుని వారి ఇంటికి వెళ్లి జనసైనికుడికి అందజేయడం జరిగింది, వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ఆదుకుంటామని భరోసా ఇవ్వటం జరిగింది.. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, వార్డు అధ్యక్షులు జెట్టి బాబు, జడ సురేష్, ఇమ్మడి నవీన్,మిరియాల రంజిత్,శ్రీకృష్ణ మరియు జనసేనకులు పాల్గొన్నారు..

## మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు "భూభారతి" కార్యక్రమాల పాల్గొన్న మనాలి ఠాకూర్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 03. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, "భూభారతి" కార్యక్రమాల అమలులో భాగంగా పాలకుర్తి మండలంలోని ఎల్కలపల్లి, పుట్నూర్ గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో రామగుండం శాసనసభ్యుల సతీమణి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "భూభారతి" పథకం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకి భూమి హక్కుల రిజిస్ట్రేషన్, భూ సర్వే, మ్యాపింగ్, రైతులకు భూమిపై హక్కు రికార్డులు, న్యాయసమ్మతమైన



భూమి పంపిణీ, పట్టాదారు హక్కుల పరిరక్షణ మెరుగుపరచడం, వ్యవసాయాన్ని పునరుజ్జీవింపచేయడం వంటి ముఖ్యమైన లక్ష్యాలతో తీసుకొచ్చిన యత్నమని పేర్కొన్నారు. ఈ పథకం వాస్తవ మార్పును తీసుకువస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో స్థానిక రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అధికారులు, పంచాయితీ సభ్యులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భూభారతి పథకానికి మంచి స్పందన ఇచ్చినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన స్థానిక అధికారులకు, పార్టీ నేతలకు వారు అభినందనలు తెలిపారు.

## భూ భారత్ రెవెన్యూ సదస్సులో పాల్గొన్న శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 03. రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ స్థానిక అంతర్గం మండల ఎక్లాస్పూర్ గ్రామంలో నిర్వహించిన భూ భారత్ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు భూసంబంధిత సేవలు సులభంగా,




పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో భూ సమస్యలు, పట్టాదారుల పాస్‌బుక్కు, నక్షల ప్రకటనలు, హక్కుల గుర్తింపు వంటి అంశాలపై అధికారులు ప్రత్యక్షంగా సమాధానాలు ఇచ్చారు. భూ నమోదు ప్రక్రియలను వేగవంతం చేయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. ఈ సదస్సులో గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్ , కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, అధికారుల సమక్షంలో తక్షణ పరిష్కారానికి దోహదపడే ఒక మౌలిక వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను హృదయపూర్వకంగా గుర్తించి భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనడం ద్వారా అధికార యంత్రాంగానికి ప్రోత్సాహం కలిగింది.

## రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజీలో నూతన జిమ్ ప్రారంభం...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 03.గోదావరిఖనిరామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ గోదావరిఖని పట్టణంలోని ప్రముఖ సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజీలో నూతనంగా 15 లక్షలతో ఏర్పాటు చేసిన జిమ్నాసియాన్ని (జి.వై. ఎం) ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విద్యార్థులతో ముచ్చటించారు. వారి విద్యా, వసతి, ఆరోగ్య సంబంధిత సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా మద్దతు ఇవ్వనుందని, కళాశాలలో మరింత ఆధునిక వసతులు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విద్యార్థులు మంచి ఫిజికల్, మెంటల్ హెల్త్ కోసం అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలి, మీరు బాగా చదివి ఉన్నతస్థాయిలో ఎదగాలి, ఇదే మా ఆశయము విద్యారంగ అభివృద్ధే మన భవిష్యత్ శక్తికి ఆధారం" అని తెలిపారు. కాలేజీలో విద్యార్థుల కోసం ఇలాంటి వసతుల అందుబాటులోకి రావడం ఆనందదాయకం అని పేర్కొంటూ, విద్యార్థుల సంక్షేమం కోసం అన్ని రంగాలలో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగల అధ్యక్షులు తదితరులున్నారు.

## ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 03. రామగుండం బి- పవర్ హౌస్ రహదారి సమీపంలో ఇటీవల వెలసిన ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా కొండపై ఇటీవల బయటపడిన ఆంజనేయస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఇదే స్థలంలో నిర్మాణం జరుగుతున్న 108 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఆయన పర్యవేక్షించారు. నిర్మాణం చేస్తున్న సదరు కాంట్రాక్టర్ ను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాముని కొండపై గతంలో బయటపడిన ధనుర్ భాణ ఆంజనేయస్వామి చిన్నపాటి విగ్రహం ప్రాంతంలోనే ఈ భారీ విగ్రహానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.



నియోజకవర్గ ప్రజలు ఆధ్యాత్మిక చింతనలో ఉండాలన్నారు. అదేవిధంగా ఆంజనేయస్వామి దయతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు త్వరలోనే భారీ విగ్రహం రాముని గుండాల గుట్టపై రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఇది తెలంగాణ ప్రాంతం లోనే ఆంజనేయ స్వామి విగ్రహం మణి మకుటం గా మారుతుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## అధ్యక్షులను సత్కరించిన ఎమ్మెల్యే పంచకర్ల





అవర్ వర్కింగ్ ( జనం రిపోర్టర్ ) : జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవసాయ అధ్యక్షుడు వాల్మీకి నాగరాజు విశాఖ జిల్లా అధ్యక్షుడిగా దూది వెంకట్ అలాగే అనకాపల్లి జిల్లా అధ్యక్షుడిగా నరేంద్రని నియమించారు.. ఈ సందర్భంగా పెందుర్తి జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వాళ్ళు ఇరువురిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధ్యక్షులు ఇద్దరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వెంకట్, నరేంద్ర మాట్లాడుతూఅసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాటం చేస్తామని..మాకు ఈ బాధ్యతలు అప్పజెప్పిన వ్యవస్థాపక అధ్యక్షుడు వాల్మీకి నాగరాజుకి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని ఆనందం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లాగౌరవ అధ్యక్షులు రామప్ప, ఉపాధ్యక్షులు గొర్రెల ఈశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోరా రాజీవ్, జిల్లా కోఆర్డినేటర్ సిద్ధనాతి గోపి కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు..

## అమ్మ పరివార్ సంస్థ ఆధ్వర్యంలో చేయూత.....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 03. అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్విరామంగా నిర్వహించే "గిఫ్ట్ ఏ స్మైల్ " కార్యక్రమంలో భాగంగా, స్థానిక గోదావరిఖని జనగామ గ్రామ వాస్తవ్యుడు, కళాకారుడు సంబోదుల కొమురయ్య, గత కొన్ని రోజుల నుంచి అనారోగ్య పాలై, పక్షవాతం బారిన పడి, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులతో, దుర్భరమైన జీవితాన్ని కొనసాగిస్తున్నారని, తినడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని విషయాన్ని సామాజిక మాధ్యమం ద్వారా తెలుసుకున్న అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు, మంద నాగరాజు , అమ్మ పరివార్ సంస్థ ధాత అఖిలేష్ ఆర్థిక సహాయంతో, సంబోదుల కొమరయ్య కుటుంబానికి, 25 కిలో రైస్ బాగ్, నిత్యవసర సరుకులు కిరాణా సామాగ్రి, సుమారు 2500 రూపాయల సరుకులను నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాగరాజు మాట్లాడుతూ, గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ద్వారా ఎన్నో నిరుపేద కుటుంబాలకు అమ్మ పరివార్ ద్వారా లబ్ధి చెందుతుందని, ఈ నిర్విరామ కార్యక్రమాలకు సహకరిస్తున్న అమ్మా పరివార సంస్థ దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో అమ్మ పరివార్ సంస్థ శ్రేయోభిలాషి, తోకల రమేష్, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 03. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని చాంబర్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి మనమంతా కలిసి కృషి చేయాలని, సింగల్ యూసెజ్ ప్లాస్టిక్ వాడకం పూర్తి స్థాయిలో నిషేధించాలని కలెక్టర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి వివరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ స్టీల్ టిఫిన్ బాక్స్, స్టీల్ బాటిల్, క్లాత్ బ్యాగ్ వినియోగించాలని, ప్లాస్టిక్ వస్తువుల వాడకం పూర్తిస్థాయిలో తగ్గించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో మురుగునీటి శుద్ధి 100% జరిగేలా అమృత్ పథకం కింద పలుచోట్ల సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లను నిర్మిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిర్మాణాల కూల్చి వేతల వ్యర్థాల నిర్వహణ ప్రణాళిక బద్ధంగా చేసినట్లయితే మనకు అవసరమైన కొత్త పరికరాలను తయారు చేయవచ్చని, ఈ వ్యర్థాల నిర్వహణ కోసం స్థానిక మున్సిపల్ అధికారులను లేదా 18001201159 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని, పారిశ్రామిక వ్యర్థాలను నదుల్లోకి చెరువులోకి వదలకుండా నదులను శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఒక్క పౌరునికి పర్యావరణ పరిరక్షణ బాధ్యత ఉండాలని, మనందరి సమిష్టి కృషి ఫలితం గానే మెరుగైన పర్యావరణం మన భవిష్యత్తు తరాలకు అందించడానికి సాధ్యం అవుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బిక్షపతి, అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వీరేష్, అసిస్టెంట్ సైంటిస్ట్ కనుక జ్యోతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని విస్మరించిన కాంగ్రెస్ నీ గద్దె దింపుతాం

### సమస్యల వలయంలో సర్కారు పాఠశాలలు

### పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని హసన్‌పర్తి మండల ఎంఈఓ కి వినతి



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి కాసరబోయిన రవితేజ డిమాండ్‌హసన్‌పర్తి ఎంఈఓ ఆఫీస్‌జూన్ 12న విద్యా సంవత్సరం పున ప్రారంభం అవుతున్నందున మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయని కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో విద్యాశాఖ మరియు ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి కాసరబోయిన రవితేజ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నాయి ఆచరణలో మాత్రం అడుగు కూడా వెయ్యడం లేదని విమర్శించారు.మండల కేంద్రంలో మరమ్మతులకు నోచుకోలేని పాఠశాలలు ఉన్నాయని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్స్, అప్పర్ ప్రైమరీ స్కూల్స్, హై స్కూల్స్ ఇలా సబ్జెక్టు అనుగుణంగా టీచర్స్ లేరని.దానివల్ల విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని మరియు మండల కేంద్రంలో మర్కాజి,ఎల్ బి హెచ్ ఎస్, ప్రాక్టీసింగ్ లాంటి పేరు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కరువయ్యాయని వాటిపై దృష్టి సారించి తక్షణం జిల్లా విద్యాధికారి పరిష్కరించి మౌలిక సదుపాయాలు కల్పించాలని మరికొన్ని పాఠశాలలో కిటికీలకు జాలీలు వాటర్ సదుపాయం, విద్యార్థుల సంఖ్య కనుగుణంగా వాష్రూమ్స్, లేని కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే దుర్మార్గమైన పరిస్థితులు హసన్‌పర్తి మండల కొన్నిచోట్ల నెలకొన్నాయని వాటిని జిల్లా విద్యాధికారి దృష్టిసారించి పరిష్కరించాలని విద్యా సంవత్సరం పాఠశాలలో మెయింటెనెన్స్ కోసం ప్రభుత్వం గ్రాండ్స్ విడుదల చేయాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి మండల అధ్యక్షుడు కుక్కల కుమార్ పాల్గొన్నారు. కృతజ్ఞతలతో ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి కాసరబోయిన రవితేజసెల్:-7095348506

# జూన్ 4న వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం...






పెందిర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : వైఎస్ఆర్సీపీ కార్యలయంలో నాయకులు,కార్యకర్తలు సమక్షంలో పోస్టర్ విడుదల చేసిన మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ,అదీప్ రాజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలను మోసం చేసి కూటమి ప్రభుత్వానికి పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు జూన్ 4న నిర్వహించనున్న వెనుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అభివృద్ధి పనులకు ప్రణాళిక బద్ధంగా భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలి...-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 03. మంథని పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన భూమిని ప్రణాళిక బద్ధంగా సేకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని ప్రాంతంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అంగులురు శివారు వద్ద మంథని లో రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపట్టే శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు నిర్మాణానికి అనువైన భూములు, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాల భూమి, మంథని పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం అనుకూలంగా ఉన్న భూమిని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, మంథని పట్టణంలో శ్రీపాద మార్గ్, బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి అనువైన భూమి రోడ్లు భవనాల శాఖ అధికారులు వెంటనే మార్కింగ్ చేయాలని, ఆర్బీ మార్కింగ్ ప్రకారం రెవెన్యూ అధికారులు ఎంజాయ్మెంట్ సర్వే చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. బైపాస్ రోడ్ నిర్మాణానికి ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు 10ఏ మినహాయింపు సాధించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అంగులూరు శివారులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాలు సేకరణ కోసం ఎంజాయ్మెంట్ సర్వే ప్రారంభించాలని, పరిశ్రమల జోనల్ మేనేజర్ నుంచి మినహాయింపు తెచ్చుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మంథని పట్టణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ సర్వేయర్లకు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పనులను ప్రణాళిక బద్ధంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ సర్వేయర్లకు సజావుగా శిక్షణ అందించాలి...

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 03. ప్రైవేటు సర్వేయర్లకు లైసెన్స్ అందించేందుకు అవసరమైన శిక్షణ సజావుగా అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, భూ భారతి చట్టం ప్రకారం భూ క్రయ విక్రయాలకు, మ్యూటేషన్ కోసం తప్పనిసరిగా భూమి మ్యాప్ జత చేయాల్సి ఉంటుందని, ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించి భూ సర్వే నిర్వహించే మ్యాప్ తయారు చేసేందుకు ప్రైవేట్ సర్వేలకు ప్రభుత్వం అనుమతి అందిస్తూ లైసెన్స్ విధానాన్ని ప్రవేశ పెడుతుందని, ఇందులో భాగంగా ముందస్తుగా 6000 లకు పైగా ప్రైవేట్ సర్వేలకు లైసెన్స్ జారీ చేసేందుకు ప్రభుత్వం శిక్షణ అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. మన పెద్దపల్లి జిల్లాలో రెండు బ్యాచ్ లలో 112 మంది ప్రైవేట్ సర్వేయర్లకు భూ భారతి చట్టం , ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సర్వే పద్ధతుల పై మే 26 నుంచి జూలై 26 పాటు రెండు నెలలు సుదీర్ఘంగా శిక్షణ అందిస్తామని, శిక్షణ అనంతరం ప్రైవేట్ సర్వేయర్లకు ప్రభుత్వం లైసెన్స్ జారీ చేస్తుందని, ప్రభుత్వ భూముల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం పకడ్బందీగా అమలు చేసేందుకు సర్వేయర్ల అవసరం చాలా ఉంటుందని , శిక్షణ సజావుగా సంపూర్ణంగా అందేలా అధికారులు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, డిప్యూటీ ఐఓఎస్ గణపతి, రఘుపతి అనిల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ పేద ప్రజల సంక్షేమ%శీ%, నగర అభివృద్ధి లక్ష్యంగా అధికారులు , సిబ్బంది పని చేయాలని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ అన్నారు. ఎన్ టి పి సి మిలీనియం హాల్ లో మంగళవారం రామగుండం నగర పాలక సంస్థతో పాటు వివిధ విభాగాల అధికారులు , సిబ్బందితో నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ తో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాము అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు, అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతున్నదని అన్నారు. వీటన్నిటినీ ప్రజల్లోకి తీసుకువెళ్ళి వివరించాల్సిన భాద్యత క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నమున్సిపల్ వార్డు అధికారులు తీసుకోవాలని అన్నారు. అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు దక్కేటట్లు క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని వార్డు అధికారులకు సూచించారు. అధికారుల పని తీరుతో ప్రభుత్వ గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయని అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలతో ప్రజల ఆరోగ్యం , నగర సౌందర్యం ముడిపడి ఉన్నందున ఎలాంటి లోటు పాట్లు లేకుండా పటిష్టంగా పారిశుద్ధ్య సేవలు అందించాలని అన్నారు. నగర పాలక సంస్థలో అవసరమైన పారిశుద్ధ్య సిబ్బంది , వాహనాలు అందుబాటులో ఉన్నందున నిబద్దత తో పని చేసి నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దాలని, చీకట్లో అవాంఛనీయ సంఘటనలు నియంత్రించడానికి వీధి దీపాలన్నీ వెలిగేలా చూడాలని అన్నారు. రాబోయే వర్షాకాల దృష్ట్యా మరింత అప్రమత్తంగా ఉండాలని వీధి దీపాల నిర్వాహక సిబ్బందిని ఆదేశించారు. ప్రతి అభివృద్ధి పని నాణ్యతతో , సకాలంలో పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని, ప్రజల సౌకర్యార్థం రోడ్డు విస్తరణ పనుల్లో రాజీ పడే ప్రసక్తి లేదని అన్నారు. రోడ్డు డివైడర్ మధ్యలో నాటిన కోనోకార్పస్ చెట్లను తొలగించి వాటి స్థానంలో బోగన్ విల్లా , పామ్ ట్రీ తదితర జాతులకు చెందిన మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రహరీ గోడల ప్రక్కన రోడ్డుకు అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగించాలని ఎన్ టి పి సి అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటి , వాటి సంరక్షణా చర్యలు చేపట్టాలని, శాలపల్లి రోడ్డు విస్తరణకు సహకరించాలని ఎన్ టి పి సి అధికారులను కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని, రామగుండం ఎం ఆర్ ఓ ను ఆదేశించారు. గ్రామాల నుండి రాజీవ్ రహదారిలోకి ప్రవేశి%శీ%చే క్రమంలో తరచుగా ప్రమాదాలకు గురవుతున్న నేపధ్యంలో అవసరమమైన చోట్ల గ్రామ రహదారి పై స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని ఆర్ అండ్ బి అధికారులు , హెచ్ కె ఆర్ సంస్థ ప్రతినిధులకు సూచించారు. లారీలు మెయిన్ రోడ్ల ప్రక్కన నిలపకుండా ఆటో నగర్ లోనే పార్కింగ్ చేసుకునేలా చూడాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులను ఆదేశించారు. రాజీవ్ రహదారి వెంబడి రోడ్డు కు అడ్డుగా ఉన్న విద్యుత్ టవర్లు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. మల్కాపూర్ శివారులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వీలుగా లోతట్టు ప్రాంతాన్ని మట్టితో పూడ్చి చదును చేయాలని సింగరేణి అధికారులను కోరారు. అమృత్ 2.0 పథకం కింద చేపడుతున్న ఎస్ టి పి నిర్మాణ పనులను వేగిర%శీ% చేయాలని, గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ వర్షాకాలంలో శాంతి నగర్ ప్రాంతం ముంపుకు గురి కాకుండా నాలా నిర్మాణం చేపట్టాలని ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులను ఆదేశించారు. ఈ సంధర్భంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపడుతున్న వివిధ పనులను అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె, అరుణ శ్రీ ఎమ్మెల్యే కు వివరించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడంలో ఉత్తమ పని తీరు కనబర్చిన వార్డు అధికారులకు , వివిధ విభాగాల అధికారులకు , సిబ్బందికి పురస్కారాలు అందజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎ.సి.పి.లు ఎం.రమేష్, సి హెచ్.శ్రీనివాస్ , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎస్.ఇ.శివానంద్ , ఇ.ఇ.రామన్ , ఎసిపి శ్రీ హరి , రామగుండం తహాశీల్దార్ దత్తు ప్రసాద్ , ఎన్ టి పి సి అధికారులు మయా%శీ%క్ , బాల సుబ్రహ్మణ్యన్ , సూర్యనారాయణ , ప్రవీణ్ చౌదరి , సింగరేణి అధికారులు వసంత్ కుమార్ , సునీత , ధనుంజయ్ , సాంబశివ రావు , కుమార స్వామి , సత్యా రావు , ఎన్.పి.డి. సి.ఎల్. డి.ఇ. ప్రభాకర్ , ఎ.డి.ఇ లు వెంకటేశ్వర్లు , రమేష్ , డి.ఎఫ్.ఓ. శివయ్య , ఎఫ్.ఆర్ఓ. ఎం.వి. నాయక్ , ఆర్ %డ% బి అధికారులు జావీద్ , హెచ్ కె ఆర్ ప్రాజెక్ట్ మేనేజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# చందాపల్లిలో సమగ్ర ఆరోగ్య శిబిరాన్ని ప్రాంభించిన

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి......



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 03.మంగళవారం చందాపల్లి బస్తీ దవాఖానా యందు సమగ్ర ఆరోగ్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి ప్రారంభించారు. ఈ ఆరోగ్య శిబిరాలు రోజుకు ఒక గ్రామము లేదా అర్బన్ వార్డు యందు 100 రోజుల వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ రోజు జరిగిన సమగ్ర ఆరోగ్య శిబిరంలో 83 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వీరికి వివిద ఆరోగ్య పరీక్షలు అనగా డయాబెటిస్, బి.పి., హిమోగ్లోబిన్, ర్యాండమ్ బ్లడ్ శాంపిల్ పరీక్షలు, క్షయ వ్యాధి నిర్ధారణకు స్పూటమ్ పరీక్షలు, ఎక్స్ రే కూడా నిర్వహించారు. వీటితో పాటు పురుషులు, స్త్రీలకు సోకే జననేంద్రియాల అంటువ్యాదులు, తెల్లబట్ట అయ్యేవారికి కూడా పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఆరోగ్య పరమైన జాగ్రత్తలు తెలియ జేశారు.ఈ కార్యక్రమములో డా. కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అదికారి (ఎన్.టి.ఇ.పి.), డా. శ్రవణ్ కుమార్, ఆరోగ్య అధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాగినేడు, డా. స్వరూప కిరణ్, స్థానిక వైద్యాధికారి, శంకర్ ఐ సి టి సి కౌన్సిలర్, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర సిబ్బంది, ఎన్జీవోస్ పాల్గొన్నారు.

# నర్వ మండలంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 452 కోట్లు పంపిణీ

### మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



నర్వ /వనపర్తి జిల్లా ప్రతినిధి/ జూన్ 3/ జనం రిపోర్టర్:నియోజకవర్గంలో నర్వ మండలానికి 4502 కోట్లు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి కింద లబ్ధిదారులకు పంపిణీ చేశామని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం ఆయన నర్వ మండల కేంద్రం రైతు వేదికలో కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు వాకిటి శ్రీహరి చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు నర్వ మండలానికి మాత్రమే 452 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అంటే నాలుగు కోట్ల 52 లక్షల రూపాయలను చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని అన్నారు. సభ ముఖంగా చాలెంజ్ విసురుతున్న ఈ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు ఇప్పటివరకు ఎవరికైనా ఒక్క రూపాయి ఇచ్చినట్లు ఉంటే చెప్పండి వారిని ఇప్పుడే బయటికి పంపిస్తా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు ఏ కార్యకర్త లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేయరని అది కాంగ్రెస్ పార్టీ నైజం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి.మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, శరనప్ప, శ్రీనివాస్ రెడ్డి,వివేక వర్ధన్ రెడ్డి,సంజీవ్ రెడ్డి,మహేష్, అంజి రెడ్డి, అయ్యాపు రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, అశోక్ గౌడ్,మూర్తి, నరసింహ , నాయకులు,కార్యకర్తలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారినా నిర్వాసితులకు న్యాయం దూరం

### కాంటూరు లెక్కలతో ప్రభుత్వాలు ఆటలాడుతున్నాయి

### త్వరగా పరిహారం అందించాలి సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్



వేలేరుపాడు:జూన్ 03వేలేరుపాడు:జనం రిపోర్టర్: సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) పోలవరం డివిజన్ కమిటీ సమావేశం పడమర మెట్టగూడెం గ్రామంలో కుంజా సత్తిబాబు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, (ప్రజా పంథా) ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ పాలకులు మారిన పోలవరం నిర్వాసితుల బాధలు తప్పడం లేదని వాపోయారు, కాంటూరు లెక్కలు కాకి లెక్కలు అన్న చంద్రబాబు ఇప్పుడు ఆ కాకి లెక్కలనే పాటిస్తున్నారా అని అన్నారు, పోలవరంముంపు లో ఉన్న 41.15 కాంటూర్లోఉన్న పేరంటాలపల్లి, కాకిసనూర్, టేకు పల్లి, కాచారం,టేకూరు సిద్ధారం, ఎడవల్లి, చిట్టం రెడ్డిపాలెం, ఎర్రపాడు, బోళ్లపల్లి, కొత్తూరు, తూర్పు మెట్ట గూడెం, తదితర 14 గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వెంటనే ఇవ్వాలని, పడమర మెట్టగూడెం గ్రామాన్ని ఈ 14 గ్రామాలలో 41.15కాంటూరు లో కలపాలని, 45.72కాంటూరు లోఉన్న, యర్రబోరు,కొర్రాజుల గూడెం, చాగరపల్లి, సుద్ద గుంపు, శివకాశి పురం, నాగులగూడెం,, నడిమి గొమ్ము కాలని, వసంతవాడ,మద్దిగట్ల, గుంపెనిగూడెం, పాత పూచిరాల, పూచిరాల కాలని, తదితర గ్రామాలను 41.15 కాంటూరులో తీసుకొని ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని,41.15కాంటూరు గ్రామాలకు ఇవ్వాలిసిన పెండింగ్ బిల్లులువెంటనే చెల్లించాలని, యర్రబోరుని రెండు పంచాయతీ లు కారణం గా కేవలం 150 కుటుంబాలను గత ప్రభుత్వం మరియు అధికారులు తీవ్ర అన్యాయం చేసారని ఏద్దేవా చేశారు, జగన్నాధపురం గ్రామంగా ఉంటే దానిని యర్రబోరు అని చెప్పి 45 కాంటురులో కలపడం ఏంటని ప్రశ్నించారు, 45.72కాంటూరుముంపు లో ఉన్న అన్ని గ్రామాల భూములకు నష్టపరిహారం ఇవ్వాలని, మండలాన్ని యూనిట్ గా చేసి , అన్ని రకాల నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే నిర్వాసితులను తరలించాలని, బలవంతంగాతరలించాలనే ఆలోచనను విరమించు కోవాలని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతుంది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, డివిజన్ నాయకులు సిరికొండ రామారావు,గడ్డల ముత్యాల రావు,కట్టం వీరాస్వామి, పోలవరం పార్టీ డివిజన్ కార్యదర్శి కట్టం ముత్యాలరావు,నార్లవరం ఎంపీటీసీ కట్టం రత్తమ్మ, నార్లవరం సర్పంచ్ మడివి రంగమ్మ, తిరుమలా పురం సర్పంచ్ సోడే విజయ, కారం భాస్కర్, వూకే రవి, ఆశి లక్ష్మయ్య, వూకే బుచ్చయ్య, చిచ్చుడు రాజులు, ఊకె వెంకటరాముడు, పీసడి తమ్మయ్య, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఎస్కె మున్ని తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఇంటి నిర్మాణ సామాగ్రి జెకె సిటీ ఆధ్వర్యంలో వితరణ



ఎటపాక జూన్ 3. జనం రిపోర్టర్ :ఎటపాక మండలం సీతాపురం గ్రామానికి చెందిన కాటూరి నరసమ్మ ఇల్లు అగ్రి ప్రమాదంలో ఇటీవల కాలిపోవడంతో కట్టుబట్టలతో కుటుంబం రోడ్డున పడింది. గ్రామస్తులు స్థానికులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ వద్దకు వెళ్లి నరసమ్మ పరిస్థితిని వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించి మంగళవారం నరసమ్మ ఇంటికి నిర్మాణానికి కావలసిన రేకులు పైపులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ ఇల్లు కోల్పోయిన వారికి ప్రతి ఒక్కరు ఎంతో కొంత ఆర్థికంగా లేదా వస్తురూపేనా సహాయం చేసి ఆదుకోవాలని ఇది కనీస బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మల్లయ్య, వల్లభనేని చందు, దుద్దుకూరి సతీష్, ముక్తేష్ ముక్తేశ్వరరావు రసూల్, యాకూబ్, అజీజ్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్వ మండలంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి

### లబ్ధిదారులకు 452 కోట్లు పంపిణీ మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



నర్వ /వనపర్తి జిల్లా ప్రతినిధి/ జూన్ 3(జనం రిపోర్టర్) :నియోజకవర్గంలో నర్వ మండలానికి 4502 కోట్లు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి కింద లబ్ధిదారులకు పంపిణీ చేశామని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం ఆయన నర్వ మండల కేంద్రం రైతు వేదికలో కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్,




సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు వాకిటి శ్రీహరి చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు నర్వ మండలానికి మాత్రమే 452 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అంటే నాలుగు కోట్ల 52 లక్షల రూపాయలను చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని అన్నారు. సభ ముఖంగా చాలెంజ్ విసురుతున్న ఈ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు ఇప్పటివరకు ఎవరికైనా ఒక్క రూపాయి ఇచ్చినట్లు ఉంటే చెప్పండి వారిని ఇప్పుడే బయటికి పంపిస్తా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు ఏ కార్యకర్త లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేయరని అది కాంగ్రెస్ పార్టీ నైజం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి.మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, శరనప్ప, శ్రీనివాస్ రెడ్డి,వివేక వర్ధన్ రెడ్డి,సంజీవ్ రెడ్డి,మహేష్, అంజి రెడ్డి, అయ్యాపు రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, అశోక్ గౌడ్,మూర్తి, నరసింహ , నాయకులు,కార్యకర్తలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మారినా నిర్వాసితులకు న్యాయం దూరం

### కాంటూరు లెక్కలతో ప్రభుత్వాలు ఆటలాడుతున్నాయి

### త్వరగా పరిహారం అందించాలని సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ డిమాండ్



వేలేరుపాడు:(జనం రిపోర్టర్) :: సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంధా) పోలవరం డివిజన్ కమిటీ సమావేశం పడమర మెట్టగూడెం గ్రామంలో కుంజా సత్తిబాబు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, (ప్రజా పంధా) ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్కె గౌస్ మాట్లాడుతూ పాలకులు మారిన పోలవరం నిర్వాసితుల బాధలు తప్పడం లేదని వాపోయారు, కాంటూరు లెక్కలు కాకి లెక్కలు అన్న చంద్రబాబు ఇప్పుడు ఆ కాకి లెక్కలనే పాటిస్తున్నారా అని అన్నారు, పోలవరంముంపు లో ఉన్న 41.15 కాంటూర్లోఉన్న పేరంటాలపల్లి, కాకిసనూర్, టేకు పల్లి, కాచారం,టేకూరు సిద్ధారం, ఎడవల్లి, చిట్టం రెడ్డిపాలెం, ఎర్రపాడు, బోళ్లపల్లి, కొత్తూరు, తూర్పు మెట్ట గూడెం, తదితర 14 గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వెంటనే ఇవ్వాలని, పడమర మెట్టగూడెం గ్రామాన్ని ఈ 14 గ్రామాలలో 41.15కాంటూరు లో కలపాలని, 45.72కాంటూరు లోఉన్న, యర్రబోరు,కొర్రాజుల గూడెం, చాగరపల్లి, సుద్ద గుంపు, శివకాశి పురం, నాగులగూడెం,, నడిమి గొమ్ము కాలని, వసంతవాడ,మద్దిగట్ల, గుంపెనిగూడెం, పాత పూచిరాల, పూచిరాల కాలని, తదితర గ్రామాలను 41.15 కాంటూరులో తీసుకొని ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని,41.15కాంటూరు గ్రామాలకు ఇవ్వాలిసిన పెండింగ్ బిల్లులువెంటనే చెల్లించాలని, యర్రబోరుని రెండు పంచాయతీ లు కారణం గా కేవలం 150 కుటుంబాలను గత ప్రభుత్వం మరియు అధికారులు తీవ్ర అన్యాయం చేసారని ఏద్దేవా చేశారు, జగన్నాధపురం గ్రామంగా ఉంటే దానిని యర్రబోరు అని చెప్పి 45 కాంటురులో కలపడం ఏంటని ప్రశ్నించారు, 45.72కాంటూరుముంపు లో ఉన్న అన్ని గ్రామాల భూములకు నష్టపరిహారం ఇవ్వాలని, మండలాన్ని యూనిట్ గా చేసి , అన్ని రకాల నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే నిర్వాసితులను తరలించాలని, బలవంతంగాతరలించాలనే ఆలోచనను విరమించు కోవాలని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతుంది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, డివిజన్ నాయకులు సిరికొండ రామారావు,గడ్డల ముత్యాల రావు,కట్టం వీరాస్వామి, పోలవరం పార్టీ డివిజన్ కార్యదర్శి కట్టం ముత్యాలరావు,నార్లవరం ఎంపీటీసీ కట్టం రత్తమ్మ, నార్లవరం సర్పంచ్ మడివి రంగమ్మ, తిరుమలా పురం సర్పంచ్ సోడే విజయ, కారం భాస్కర్, వూకే రవి, ఆశి లక్ష్మయ్య, వూకే బుచ్చయ్య, చిచ్చుడు రాజులు, ఊకె వెంకటరాముడు, పీసడి తమ్మయ్య, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఎస్కె మున్ని తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి

### ఇంటి నిర్మాణ సామాగ్రి జెకె సిటీ ఆధ్వర్యంలో వితరణ




ఎటపాక(జనం రిపోర్టర్) :ఎటపాక మండలం సీతాపురం గ్రామానికి చెందిన కాటూరి నరసమ్మ ఇల్లు అగ్గి ప్రమాదంలో ఇటీవల కాలిపోవడంతో కట్టుబట్టలతో కుటుంబం రోడ్డున పడింది. గ్రామస్తులు స్థానికులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ వద్దకు వెళ్లి నరసమ్మ పరిస్థితిని వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించి మంగళవారం నరసమ్మ ఇంటికి నిర్మాణానికి కావలసిన రేకులు పైపులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ ఇల్లు కోల్పోయిన వారికి ప్రతి ఒక్కరు ఎంతో కొంత ఆర్థికంగా లేదా వస్తురూపేనా సహాయం చేసి ఆదుకోవాలని ఇది కనీస బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మల్లయ్య, వల్లభనేని చందు, దుద్దుకూరి సతీష్, ముక్తేష్ ముక్తేశ్వరరావు రసూల్, యాకూబ్, అజీజ్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగల లో రేపు జరగబోయే వెన్నుపోటు

## దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



ఎటపాక(జనం రిపోర్టర్) :వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు జూన్ 4వ తేదీ అనగా బుధవారం ఉదయం 10 గంటలకు అడ్డతీగల గ్రామంలో "వెన్నుపోటు" కార్యక్రమం జరుగుతుంది.ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారుగా సంవత్సరకాలం గడిచిన ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయని పరిస్థితి చూస్తున్నాం.ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కూడా తక్షణమే అమలు చేయాలని ఈ కూటమి(తెలుగుదేశం జనసేన,బిజెపి పార్టీలు) ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే దిశగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ "వెన్నుపోటు" అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టుంది.కనుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మీతో పాటు అశేషంగా ప్రజలు హాజరయ్యేటట్టు చేయవలసిందిగా కోరుచున్నాము.మీ....అనంత బాబు ఎమ్మెల్సీ.ఎన్.ధనలక్ష్మి,మాజీ ఎమ్మెల్యే మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్.

## రానున్న వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వ్యాప్తి

### చెందకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి.... - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:జూన్ 03. రాబోయే రోజులలో జిల్లాలోని వరద పరిస్థితుల నిర్వహణకు, సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా, ప్రణాళిక బద్ధంగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వానాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రానున్న వర్షాకాలం దృష్ట్యా ముందస్తుగా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, వానాకాలం ముగిసే వరకు గ్రామాలలో రెగ్యులర్ గా ఫాగింగ్ నిర్వహించాలని, ఫాగింగ్



యంత్రాల పనితీరు పరిశీలించాలని, గ్రామాలలో అంతర్గత రోడ్లలో కూడా ఫాగింగ్ చేయాలని, ఎట్టి పరిస్థితిలోనూ నిర్లక్ష్యం చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారించవచ్చని, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, గ్రామాలలో ఇండ్లను తనిఖీ చేస్తూ, నీటి నిల్వ నివారణకు, తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేసి అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలను గుర్తించి అక్కడ నీరు నిల్వ ఉండకుండా నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నీరు నిల్వ ఉండటం వల్ల డెంగ్యూ మలేరియా అటువంటి వ్యాధులను వ్యాప్తి చెంది దోమలు అధికం అవుతాయని, వీటి నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ నాన్ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాల పరిసర ప్రాంతాల్లోని పిచ్చి మొక్కలను పూర్తి స్థాయిలో తొలగించాలని, పాములు ఎక్కడ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, హాస్టల్స్ పరిధిలో ఎక్కడ దోమల బెడద ఉండకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. చిన్న నీటిపారుదల రంగం పరిధిలో ఉన్న చెరువులు, కుంట లలో ప్రస్తుత నీటి నిల్వలు, వరద ను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని, చెరువు కట్టల పటిష్టతను పరీక్షించి అధికారులు నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన పరిస్థితులలో సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సన్నద్ధంగా ఉండాలని, పునరవాస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా సజావుగా అందేలా చర్యలు తీసుకోవాలని, పైపు లీకేజీ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాలలో రోడ్లపై ఉన్న గుంతలను మట్టితో పూడ్చి వేయాలని అన్నారు. హాస్టల్స్ లలో సెప్టిక్ ట్యాంక్ ఓవర్ ఫ్లో కాకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య, డి ఆర్ డి ఓ కాళిందిని, ఈ ఈ పి ఆర్ గిరీష్ బాబు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య విభాగంలో డ్రెయిన్ క్లీనర్ లుగా పని చేస్తున

## 18 మందికి ఆయుష్మాన్ హెల్త్ కార్డులను ఆమె పంపిణీ....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:జూన్ 03. పారిశుధ్య సిబ్బంది సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, మంగళవారం ఎన్ టి పి సి మిలీనియం హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో



రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో డ్రెయిన్ క్లీనర్ లుగా గా పని చేస్తున్న 18 మందికి ఆయుష్మాన్ హెల్త్ కార్డులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా వచ్చే రూ 10 లక్షల రూపాయలకు అదనంగా, ఆయుష్మాన్ హెల్త్ కార్డ్ ద్వారా మరో ఐదు లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలు అందుకోవచ్చని తెలిపారు. త్వరలోనే మరికొంత మంది డ్రెయిన్ క్లీనర్లకు కూడా ఈ కార్డు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ , ప్రైవేటు వైద్య సంస్థల సహకారంతో పారిశుద్ధ్య కార్మికుల కొరకు వైద్య శిబిరాలు కూడా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఇ ఇ రామన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కుమార స్వామి , కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో అంగరంగ వైభవంగా దేవత విగ్రహాల ఊరేగింపు



ఆత్మకూర్/ వనపర్తి జిల్లా ప్రతినిధి/(జనం రిపోర్టర్) ::ఆత్మకూర్ పట్టణం లో 3,4,5 తేదీల్లో లలో జరగబోయే పోచమ్మ, కర్రెమ్మ కట్ట,మైసమ్మ, కోట మైసమ్మభూ లక్షమ్మ,లింగమయ్య బొడ్రాళ్ళ ప్రతిష్ట కార్యక్రమాలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, బాలల హక్కుల రాష్ట్ర చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి ఎమ్మెల్యే వాకిట్లో శ్రీహరి బొడ్రాళ్ళకు దేవత ప్రతిమలకు ప్రత్యేక పూజలు



నిర్వహించారు.బొడ్రాళ్లు ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా పట్టణంలో దేవతామూర్తుల విగ్రహాలను అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఈ ఊరేగింపులో వివిధ రూపాలలో కళాకారులు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నారు. నాలుగు ఐదు తేదీల్లో బొడ్రాళ్ల ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ మొగిలి శ్రీధర్ గౌడ్ సభ్యులు ఎస్టిడి శ్రీనివాసులు మనివర్ధన్ రెడ్డి రఘు నాగేష్ తెలిపారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు...




-పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా....

రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:జూన్ 03. సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-జూన్ -2025 నుండి 01-జులై -2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. భారతీయ న్యాయ సంహిత 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

### డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-జూన్ -2025 నుండి 01-జులై -2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. భారతియ న్యాయ సంహిత 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి, నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు...రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఏ )నుండి (ఎఫ్), 22 (2) (ఏ), ( బి), 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ 9 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-జూన్ -2025 ఉదయం 6:00 నుండి 01-జులై - 2025 ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ, బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము, శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



,ఎన్టీఆర్ జిల్లా,నందిగామ, జులై 3 ((జనం రిపోర్టర్) :: మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.కంచికచర్ల పట్టణంలో ఇస్లామియా దారుల్ ఉలూమ్ అరబ్బీ మదర్సా మరియు ఖాతమున్ మసీదును మైనారిటీ మత పెద్దలు, మైనారిటీ సోదర సోదరీమణులు, కూటమి నేతలతో కలిసి ప్రారంభించారు . ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ని శాలువాతో సన్మానించారు.

## కేవలం ఎన్నికల సమయంలో
## 100 రోజుల రాజకీయం కాకుండా నిరంతరం
### ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే మా నైతిక లక్ష్యం



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:జూన్ 03. గత 5 సంవత్సరాలుగా 32వ. డివిజన్ పరిధిలో కొన్ని చోట్ల సీసీ రోడ్లు, (యు.జి.డి )అండర్ గ్రౌండ్ డ్రానేజ్ లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని ఇట్టి విషయాన్ని స్థానిక శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.సకాలంలో స్పందించిన ఎమ్మెల్యే స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ (ఎస్. డి. ఎఫ్) నిధులతో 32వ. డివిజన్ లో అభివృద్ధి పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గత రెండు రోజులనుండి కాంట్రాక్టర్ గారికి పూర్తి వివరాలు అందించడం జరిగింది, వారి సహచరులతో కలసి, మన డివిజన్లో సీసీ రోడ్లు లేనటువంటి ప్రాంతాలని, కల్వర్ట్ లను వారికి చూపించడం జరిగింది.అతి త్వరలో పనులను ప్రారంభిస్తామని వారు తెలిపారు.

# కొండాపూర్ లో భూభారతి గ్రామసభ

చిగురుమామిడి((జనం రిపోర్టర్) :కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం, కొండాపూర్ గ్రామంలో తాసిల్దార్ రమేష్ ఆధ్వర్యంలో భూభారతి, గ్రామసభ నిర్వహించారు. వివిధ భూ సమస్యల పైన రైతులు రెవిన్యూ అధికారులకు, తమ ,తమ , బూ సమస్యల పైన అప్లికేషన్ ఫారాలు అందజేసినారు. తాసిల్దార్ రమేష్ మాట్లాడుతూ కొండాపూర్ గ్రామంలో భూభారతి గ్రామసభ నిర్వహించామని, గ్రామసభలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని 33 అప్లికేషన్ ఫారాలు వచ్చినాయని ఆయన తెలియజేశారు, వాటిని పరిశీలించి పై అధికారులకు తెలియజేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,తాసిల్దార్ రమేష్, డిప్యూటీ తాసిల్దార్ స్వరూపారాణి, గిర్ధవరులు తార దేవి,అరుణ్, జూనియర్ అసిస్టెంట్ ప్రశాంత్ రెడ్డి, అనిల్, విజయ్, సంతోష్ ,రికార్డ్ అసిస్టెంట్ శ్వేత, అనిత, ప్రవీణ్, కార్యదర్శి అమృత వర్షిని, గ్రామపంచాయితి సిబ్బంది ,రైతులు ,తదితరులు, పాల్గొన్నారు.

## సయ్యద్ లియకాత్ అలీ కుటుంబ సభ్యులకు
## ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ..



ఎన్టీఆర్ జిల్లా,నందిగామ, జూలై 3(జనం రిపోర్టర్) :: నందిగామ పట్టణం కొత్త బస్టాండ్ సెంటర్ నందు మంగళవారం నాడు మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మరియు కూటమినేతలతో కలిసి లియకాత్ అలీ పార్థివదేహాన్ని సందర్శించి ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో
# ఘనంగా ఘటం కుండా ఊరేగింపు



చిగురుమామిడి చిగురుమామిడి(జనం రిపోర్టర్) :కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం,కొండాపూర్ గ్రామంలో గత వారం రోజులుగా శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఘనంగా జరుగుతుంది. వారం రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు పైడిపల్లి కుటుంబాలకు చెందిన ఇంటి నుండి డప్పు చప్పులతో, బైండ్ల,డమరుకల మో, ఘటం కుండ , ఎల్లమ్మ తల్లికి పుస్తె మట్టలు తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షులు బుర్ర తిరుపతి, ఉపాధ్యక్షులు గుడాల సంపత్ గౌరవ అధ్యక్షులు పైడిపల్లి మల్లేశం,పైడిపల్లి శ్రీనివాస్పైడిపల్లి సాయినాథ్పైడిపల్లి బాబన్నపైడిపెల్లి సురేష్పైడిపల్లి సతీష్ పెద్దపైడిపల్లి శ్రీకాంత్పైడిపల్లి రంజిత్ పైడిపల్లి శ్రీకాంత్పైడిపల్లి సతీష్పైడిపల్లి నాగేష్పైడిపల్లి ప్రశాంత్పైడిపల్లి సంతోష్పైడిపల్లి రాజశేఖర్పైడిపల్లి చిన్న సంతోష్పైడిపల్లి అనిల్ పెద్ద పైడిపల్లి అనిల్పైడిపల్లి కుమారస్వామిపైడిపల్లి రాకేష్పైడిపల్లి అరవింద్పైడిపల్లి సాయికుమార్పైడిపల్లి కన్నయ్యపైడిపల్లి రిషిపైడిపల్లి జున్ను తదితరులు పాల్గొన్నారు.

### జోరుగా హుషారుగా సాగుతున్న
# శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి జాతర..
### వైభవంగా ఎల్లమ్మ తల్లికి గౌడ కులస్థుల బోనాలు..
### దశాబ్దాల కల నెరవేరడంతో జోష్ లో గౌడన్నలు..




చిగురుమామిడ(జనం రిపోర్టర్) ::కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో నిర్మించిన శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ పునప్రతిష్ట సందర్భంగా వారంరోజులుగా గ్రామంలో పండుగ వాతావరణం కొనసాగుతుంది.ఎల్లమ్మ తల్లి విగ్రహ పున ప్రతిష్ట,పోచమ్మ బోనాలు,ఎల్లమ్మ తల్లి బోనాలు తదితర పూజ కార్యక్రమలను గౌడ కులస్థులు వైభవంగా నిర్వహిస్తున్నారు.మంగళవారం ఎల్లమ్మ బోనాలు,ఘట్టం



తీయుట,4న ఎల్లమ్మ తల్లి కళ్యాణంను శ్రీరామక శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వివిధ రకాల వేషధారణలతో డప్పు చప్పుళ్ల శివసత్తుల పూనకాల మధ్య ఎల్లమ్మ తల్లికి బోనాలను గౌడ కులస్థులు ఫుల్ జోష్ లో తీసుకెళ్లారు.చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరను విజయవంతం చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటున్నారని గౌడ సంఘ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్,ఉపాధ్యక్షులు గుడాల సంపత్ గౌడ్,గౌరవ అధ్యక్షుడు పైడిపల్లి మల్లేశం గౌడ్,నారగోని శ్రీనివాస్, బుర్ర సదానందం,పైడిపల్లి కుమార్,పైడిపల్లి రాములు, కొమ్మరె లక్ష్మయ్య,జాగిరి కుమార్, పైడిపల్లి వెంకన్న,తోడేటి శ్రీనివాస్,పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్,మార్క రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వెన్నుపోటు , గొడ్డలి వేటు
# పేటెంటు జగన్ దే ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా
### రాష్ట్రానికి వైసీపీ పీడ వదిలి కూటమి సుపరిపాలన ప్రారంభం అయి సంవత్సరం



ఏలేశ్వరం, (జనం రిపోర్టర్) :జూన్ 4 న వెన్నుపోటు దినంగా నిరసన కార్యక్రమం చేస్తామనడం విడ్డూరంగా ఉంది అని శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ అన్నారు. ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ తల్లికి, చెల్లికి వెన్నుపోటు , బాబాయిపై గొడ్డలి వేటు వేసిన చరిత్ర జగన్ ది అని సత్యప్రభ అన్నారు.ప్రజలు భూస్థాపితం చేసినా వైసీపీ నాయకులకు బుద్ధి ఏ మాత్రం మారలేదు అన్నారు.రాష్ట్రానికి పట్టిన పీడ వదిలిందని ప్రజలు అందరూ ఏడాదిగా ఆనందంగా ఉన్నారు అని ఆమె అన్నారు - జూన్ 4 తో రాష్ట్రానికి వైసీపీ పీడ వదిలి - కూటమి సుపరిపాలన ప్రారంభం అయి సంవత్సరం అయ్యింది అన్నారు . ప్రజలు ఆ పార్టీని భూస్థాపితం చేసి 11 సీట్లకు మాత్రమే పరిమితం చేసినా వారి ఆలోచనలో మార్పు రాలేదని సత్య ప్రభ అన్నారు.. మద్యం, క్వార్జ్, ఖనిజం కేసుల్లో వైసీపీ వారు ఉన్నందున ఆ కేసుల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే వెన్నుపోటు దినం డ్రామాలు నిర్వహిస్తున్నారని ఆమె విమర్శించారు. ఐదేళ్ళ వైసీపీ పాలనలో ఎన్నో అరాచకాలు, ఎన్నో వేధింపులతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని, కూటమి అధికారంలోకి వచ్చాక ఏడాదిగా ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారు అన్నారు జగన్ హయాంలో సంక్షేమ పథకాలకు వెన్నుపోటు పొడిచి ఆ నిధులను దారిమళ్ళించారని ఆమె మండిపడ్డారు. కార్మికులకు అన్యాయం చేశారని, మెగా డీఎస్సీ వేయకుండా నిరుద్యోగ యువతకు వెన్నుపోటు పొడిచారని, ఇలా అనేక విధాలుగా వెన్నుపోటు పొడిచిన వైసీపీ పార్టీ రేపు వెన్నుపోటు దినం నిర్వహించడం చాలా హాస్యాస్పదమని ఆమె విమర్శించారు. కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# భూభారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తుల స్వీకరణ





అశ్వారావుపేట,(జనం రిపోర్టర్) ::భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సిహెచ్వి రామకృష్ణ సూచించారు.భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా అశ్వారావుపేట మండలంలో గుంటిమడుగు, నందిపాడు గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ అధికారులు రైతుల నుంచి దరఖాస్తు తీసుకున్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సిహెచ్వి రామకృష్ణ మాట్లాడుతూ... భూ భారతి చట్టంతో రైతులకు కలిగే ప్రయోజనాలను తెలుసుకోవాలన్నారు.భూ సమస్యల పరిష్కారం కోసం ఈ సదస్సులో దరఖాస్తులను చేసుకోవాలన్నారు.దరఖాస్తులను పరిశీలించి రైతులకు ప్రయోజనం కలిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో..ఆర్ఐలు పద్మ, కృష్ణ,ఎలక్షన్ డిటి హుస్సేన్, సీనియర్ అసిస్టెంట్లు చైతన్య,లక్ష్మయ్య, జూనియర్ అసిస్టెంట్ రాము, చైన్ మెన్ సన్యాసి, వీఆర్ఏ రాము, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణం, ప్లాస్టిక్ నిషేధంపై పోస్టర్ ఆవిష్కరణ



గుంటూరు(జనం రిపోర్టర్) :అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రీన్ గుంటూరు లక్ష్యంగా నగరంలో 5 లక్షలు మొక్కలు నాటడానికి వార్డ్ సచివాలయాల వారీగా ప్రజలను భాగస్వాములను చేస్తామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర గారు, కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారు తెలిపారు. ఈ నెల 5వ తేదీన అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణం, ప్లాస్టిక్ నిషేధంపై రూపొందించిన పోస్టర్ ఆవిష్కరణ కమిషనర్ చాంబర్లో జరిగింది.ఈ సందర్భంగా మేయర్ గారు, కమిషనర్ గారు మాట్లాడుతూ అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవం స్పూర్తితో నగరంలో ఆరోజు 25 వేలు నాటేలా, ఈ కాలంలో 5 లక్షల మొక్కలు నాటేలా కార్యాచరణ సిద్దం చేస్తున్నామన్నారు. అలాగే నగరంలో ప్లాస్టిక్ సంచుల నిషేదంలో భాగంగా ప్రజలకు ప్రత్యామ్నాయంగా రూ.5 లకే గుడ్డ సంచులను ఇచ్చే మెషిన్లను కూడా 5వ తేదీ నుండి అందుబాటులోకి తీసుకురానున్నామని పేర్కొన్నారు. గుంటూరు నగరాన్ని క్లీన్, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దుకోవడానికి మొక్కల పెంపకం, ప్లాస్టిక్ నిషేధం కీలకమని, ఆయా కార్యక్రమాల్లో నగర ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు కూడా సహకరించి, భాగస్వాములు కావాలని కోరారు. అలాగే బుధవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం దగ్గర యోగా రోడ్ లో చేపట్టే మెగా యోగాకి పాల్గొనే వారు యోగా మ్యాట్ లతో హాజరు కావాలని తెలిపారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఉపా సెల్ పిఓ రామారావు, ఐటిసి నారాయణ, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాక మండల అధికారులను విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి
## ఆహ్వానించిన పురుషోత్తపట్నం ఆలయ అభివృద్ధి కమిటీ
### గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.



ఎటపాక(జనం రిపోర్టర్) :ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో జరిగే , శ్రీ సీతారామచంద్ర స్వామి వారి జీవ శిలా ధ్వజస్తంభ, మరియు బొడ్రాయి,, ముత్యాలమ్మ తల్లి, పోతురాజు, మహాలక్ష్మి అమ్మ, గుట్ట ముసలమ్మ తల్లి, గ్రామ దేవతల యంత్ర ఆలయ పున: ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఎటపాక మండల



అధికారులను పురుషోత్తపట్నం గ్రామ ఆలయ అభివృద్ధి నిర్వహణ కమిటీ వారు ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా కమిటీ మాట్లాడుతూ పురుషోత్తపట్నం గ్రామంలో, 5వ తారీఖు నుంచి 8వ తారీకు వరకు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఏడవ తారీఖు శనివారం రోజున ఉదయం ఎనిమిది గంటల 40 మూడు నిమిషాలకు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 8వ తారీఖున ఉదయం 10:30 నుంచి ఆడబిడ్డలు అమ్మవారికి బోనాలు చెల్లించే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో ఎక్కువమంది భక్తులు పాల్గొని, స్వామివారి మరియు అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, అన్నెం జయ చంద్రారెడ్డి, సారెడ్డి శ్రీనివాసరెడ్డి, బారెడ్డి లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామం బావు పేటలో భూభారతి అవగాహన సదస్సు




ఎల్కతుర్తి మండలం(జనం రిపోర్టర్) : హనుమకొండ జిల్లా మండల తాసిల్దార్ జగత్ సింగ్ ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆరెపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మాటూరు సుదర్శన్ . అంబేద్కర్ సంఘం ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు అంబాల ఆర్య రాజ్.బందెల రమేష్,తాడూరి సదానందం.నన్నే బోయిన రమేష్ .జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్ మాట్లాడుతూ భూభారతి అవగాహన సదస్సు గురించి మాట్లాడుతూ గత పది సంవత్సరాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక చట్టాలను పార్లమెంటులో ప్రధాని మోడీ బిజెపితీసుకువచ్చి రైతులకు వ్యతిరేకంగాచర్యలకు మద్దతుగా అసెంబ్లీలో కేసీఆర్ మద్దతు తెలిపినారు తెలంగాణ రైతులు ప్రజలు ధరణి తో అనేక రకమైన సమస్యలతో జీవన్మరణ సమస్యలను ఎదుర్కొన్నారు ధరణి తెలంగాణ రాష్ట్ర భారత సమితి బి ఆర్ ఎస్ పాలకుల చుట్టముగా ప్రజల భూములు ప్రభుత్వ భూములు అక్రమంగా తప్పుడు పద్ధతుల్లో పట్టాలు పొందినారు. కాంగ్రెస్ తెలంగాణ సర్కార్ భూభారతి చట్టం కొత్త రెవిన్యూ చట్టం రైతులకు చుట్టముగా ప్రతిగ్రామ గ్రామములో రెవెన్యూ సదస్సులతో రైతులకు ఉన్న భూ సమస్యల పరిష్కారముతో ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ఇచ్చిన ప్రభుత్వ భూముల సంరక్షణతో చెరువులో కుంటలు వాగులు, హైడ్రా చట్టంతో ప్రభుత్వ భూముల కాపాడుకునే ప్రక్రియను సీఎంరేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర క్యాబినెట్ మినిస్టర్స్ రేయింబవళ్లు అధికారులతో సమీక్ష సమావేశాలతో ప్రజల సమస్య పరిష్కారానికి మార్గం భూభారతి చట్టం ద్వారా ప్రజల సమస్య పరిష్కారంలో భాగమే నేడు బావుపేట గ్రామంలో మండల తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్.ఆర్ఐలు సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లు వీఆర్ఏలు ఆఫీస్ సబార్డినట్లు మొత్తంగా రెవిన్యూ డిపార్ట్మెంట్ ప్రజల ఆర్జీలను ప్రత్యేకంగా పరిశీలనాత్మకంగా పరిష్కార మార్గముగా చేయుచున్నారు అంటే దీనికి కారణం పరిపాలన దక్ష ప్రజా సమస్యల పరిష్కారానికి కంకణా బద్ధులైన హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర రావణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ నాయకత్వంలో జరుగుతుంది ప్రజలు దీన్ని హర్షిస్తున్నారు

# ఎన్టీఆర్ వీ పి ఎల్ విజేత విరాట్ లెవెన్ మధు టీమ్



(జనం రిపోర్టర్) :నలభై ఐదు రోజులకు పైబడి జరుగుతున్న ఎన్టీఆర్ వీ పి ఎల్ క్రికెట్ టోర్నిలో హోరా హోరీగా ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల నుండి అనేక జట్లు పోటీ పడగా చివరికి వేలేరుపాడు మండలం కన్నాయిగుట్ట, జగన్నాధపురం విరాట్ లెవెన్ టీమ్ లు ఫైనల్ కి చేరాయి, ఈ టీమ్లకు మంగళవారం మ్యాచ్ జరగగా మొదట బ్యాటింగ్ ఎంచుకున్న విరాట్ టీమ్ నిర్ణత పది ఓవర్లలో 120 పరుగులు చేసింది, తరువాత బ్యాటింగ్ కి దిగిన కన్నాయిగుట్ట టీమ్ 60 పరుగులు మాత్రమే చేసి రన్నరప్ గా నిలిచింది, అద్భుతమైన బ్యాటింగ్ చేసిన విరాట్ టీమ్ కి మొదటి బహుమతి గా యాభై వేల నూట పదహారు రూపాయలు, రన్నరప్ కన్నాయిగుట్ట కి ముప్పై వేల నూటా పదహారు రూపాయలు అందించారు, మొదటి బహుమతిని డి వీ కే విద్యా సంస్థల చైర్మన్ దాసరి వెంకట కృష్ణ స్పాన్సర్ గా ఉండి విజేతలకు టీడీపీ మండల అధ్యక్షులు అమరవరపు, అశోక్,, డి వీ కే చేతుల మీదుగా అందించడం జరిగింది, మరియు రన్నరప్ కన్నాయిగుట్ట టీమ్ కు పసుపు లేటి లక్ష్మయ్య తల్లి, దండ్రుల జ్ఞాపకర్థం ముప్పై వేల నూట పదహారు రూపాయలను వారి చేతుల మీదుగా అందిచడం జరిగింది, వేలేరుపాడు జనసేన ప్రధాన కార్యదర్శి సంజయ్,బుట్టాయిగూడెం మండల జనసేన ప్రధాన కార్యదర్శి జి,సత్యనారాయణ చేతుల మీద క్రీడా కారులకు షీల్డ్ ల బహుకరణ చేశారు,మూడవ ప్లేస్ లో నిలబడిన రావిన్ దాచారం టీమ్ కి కూడా కప్ మరియు షీల్డ్ లను బహుకరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అశోక్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి మంచిదని,ప్రతి సంవత్సరం ఇదే విధంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్థామని, ఎన్టీఆర్ ఆ మహానీయుని పేరు మీద స్టేడియం అందుకే స్థాపించామని అన్నారు, డి వీ కే మాట్లాడుతు ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఆడేలా క్రీడాకారులను ప్రోత్స హిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో వేలేరుపాడు టీడీపీ నాయకులు శ్రీకాంత్, రాధాకృష్ణ, శ్రీను, సలీం, అంజి, టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు కోటి పల్లి, ముత్యాలరావ్, ఉపాధ్యక్షులు కురిమెల్ల,, సుధాకర్, మాజీ జెడ్ పి టీ సి సభ్యులు శాఖమూరి, సంజీవులు, కొమ్మన, వెంకటేశ్వర్లు, టీడీపీ ప్రధాన కార్యదర్శి కట్టం, రాంబాబు, బడిగంట్ల, వెంకటేశ్వర్లు,సావిలి శుభాష్,చిట్టీపోతుల పోసి బాబు అమరావరపు వెంకన్న,సవలం, రాధా, అఫ్రీద్, షాజహాన్, అలీషా,ముత్యాలరావు, జనసేన ప్రధాన కార్యదర్శి మెచినేని, సంజయ్, కిరణ్, శివరామ్, భాను, చంటి, శ్రీనివాస్,వెంకీ, వంశీ మొదలైన వారు పాల్గొన్నారు

## పేదవారి ఆరోగ్యాన్ని నిలబెట్టే

### సంజీవని ముఖ్యమంత్రి సహాయనిధి - ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు (జనం రిపోర్టర్) :రూ.70,71,253 /- లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి.పేదవారి ఆరోగ్యాన్ని నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) సంజీవనిలాగా పనిచేస్తోందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ విధానాన్ని అందించేందుకు కృషి చేస్తానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గమునకు చెందిన 55 మంది లబ్దిదారులకు రూ.70,71,253 /- లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.

## లింగంపర్తి రుద్ర భూమిలో ఆక్రమణలు

### తొలగించండి జాయింట్ కలెక్టర్ తో గొంప శివకుమార్



ఏలేశ్వరం,(జనం రిపోర్టర్) :ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం మండలం, లింగంపర్తి గ్రామం లో, సత్రం పంపు వీధిని ఆనుకొని ఉన్న, లింగంపర్తి లోని ఏడు వార్డులకి సంబంధించిన స్మశాన వాటిక ను కొందరు వ్యక్తులు ఆక్రమిస్తున్నారని, లింగంపల్లి నాయకులు గొంప శివకుమార్ యాదవ్, తదితరులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై గొంప శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ, లింగంపర్తి రుద్ర భూమిని ఆక్రమించుకున్నారని తెలిసి, తాము పంచాయతీ సెక్రెటరీ కి, ఎమ్మార్వో కి ఫిబ్రవరి నెలలో 25వ తారీఖున కంప్లైంట్ అవ్వడం జరిగినదనీ, స్మశాన వాటిక రెండు ఎకరాల 11 సెంట్లు స్థలం సర్వే చేసి, రుద్రభూమిని, పంచాయతీ కి అప్పచెప్పాలని కోరడం జరిగినదనీ , అలాగే ఎమ్మార్వో కి ఎన్నిసార్లు కంప్లైంట్ ఇచ్చిన ఏమి పట్టనట్టు దానిపై యాక్షన్ తీసుకోకుండా నీరు కారుస్తూ ఉన్నారు ఈరోజు జిల్లా కలెక్టర్ కి, జాయింట్ కలెక్టర్ కి, స్మశాన వాటిక కోసం ఫిర్యాదు చేయడం జరిగింది లింగంపర్తి లో ఉన్న 7 వార్డులకు సంబంధించిన స్మశాన వాటికను సర్వే చేపించి ఆక్రమించిన వారు తొలగించి స్మశాన వాటిక ను పంచాయతీ జిల్లా ఏసీ ని కోరడం జరిగింది ఆర్ డీ వో కి, ఎమ్మార్వో కి, ఎండి కి, పంచాయతీ సెక్రెటరీ కి, మీ ద్వారా వీళ్ళందరికీ కంప్లైంట్ పంపించి, ఈ స్మశాన వాటిక ను లింగం పర్తి పంచాయతీకి అప్పచెప్పుతారని కోరుకుంటూ గొంప శివకుమార్ యాదవ్, పొట్టపల్లి వేణు, పొట్టపల్లి బుజ్జి, కృష్ణ, సూరిబాబు, స్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి ఆరోగ్యాన్ని నిలబెట్టే

### సంజీవని ముఖ్యమంత్రి సహాయనిధి - ఎమ్మెల్యే గళ్ళా మాధవి.



గుంటూరు (జనం రిపోర్టర్) :రూ.70,71,253 /- లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి.పేదవారి ఆరోగ్యాన్ని నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) సంజీవనిలాగా పనిచేస్తోందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ విధానాన్ని అందించేందుకు కృషి చేస్తానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గమునకు చెందిన 55 మంది లబ్దిదారులకు రూ.70,71,253 /- లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.

## దాతాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో

### పాల్గొన్న మండల తాసిల్దార్ బుచ్చయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 3 (జనం రిపోర్టర్) : నవాబుపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో జూన్ 3తేదీ నుండి 19వ తేదీ వరకు మండల పరిధిలోని వివిధ గ్రామాల రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీతా సింగ్, గ్రామ మాజీ సర్పంచ్ పోలీస్ బలవంత్ రెడ్డి రైతులు అందించే పట్ట భూముల్లో ఎలాంటి సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించాలని మండల తాసిల్దార్ బుచ్చయ్య పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 3వ తేదీ నుండి 19 తేదీ వరకు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న రెవెన్యూ సదస్సు కార్యక్రమాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్న సమస్యలు ఉన్న మా వద్దకు తీసుకువచ్చిన అయితే పై అధికారులకు తీసుకువెళ్తామని తాసిల్దార్ బుచ్చయ్య అన్నారు. దానిని దృష్టిలో



ఉంచుకొని మొట్టమొదటి రోజున నవాపేట మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించిన సందర్భంగా మండల తాసిల్దార్ బుచ్చయ్య దాతాపూర్ గ్రామంలోని హనుమాన్ మందిరంలోన ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో మంగళవారంవికారాబాద్ జిల్లా హరినోని నవాబ్ పేట్ మండలంలోని దత్తాపూర్,నవాబ్ పేట్ గ్రామాలల్లో రెవిన్యూ సదస్సు నిర్వహిచారు.ఈ సందర్భంగా దత్తాపూర్ గ్రామంలో తహసీల్దార్ బుచ్చయ్య ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ బుచ్చయ్ మాట్లాడుతూ గ్రామ రెవిన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు.నవాబ్ పేట్ నుండి 3దత్తాపూర్ నుండి 10 అర్జీలు వచ్చినట్లు తెలిపారు.ఈ రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ, సర్వే విభాగం అధికారులంతా అందుబాటులో ఉంటారని కావున రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కారించులోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీతా సింగ్, గ్రామ మాజీ సర్పంచ్ పోలీస్ బలవంత్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్, మరియు గ్రామస్తులు, పోలీస్ బాల్రెడ్డి, మహేందర్ రెడ్డి, రాములు, పాండురంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ఆర్ఐలు రంజిత రాణి, రాజు,పంచాయతీ కార్యదర్శులు నవనీత, సువర్ణ,జూనియర్ అసిస్టెంట్స్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు

# పార్టీలకు అతీతంగా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :పేద ప్రజలందరికీ గూడు,నీడ కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యంపేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసిన ఎమ్మెల్యే నాగరాజుఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలిఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజుహాసన్ పర్తి మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల సుమారు 200 మంది లబ్ధిదారులకు నేడు ఎర్రగట్టుగుట్ట కేఎల్ఎన్ ఫంక్షన్ హాల్ నందు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుఅనంతరం వ్యవసాయ శాఖ తరుపున రైతులకు నాణ్యమైన విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజుఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు



నిర్మాణం చేసే సమయంలో ఏదో ఒక సారి మీ ఇంటికి వస్తానని, ఒక తోబుట్టువు వలె అండగా ఉంటానని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారని,గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ.నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు సిలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. గురుకులాల్లో ఒకే రకమైన భోజనం అందించాలని కామన్ డైట్ ప్రోగ్రాం అమలు చేస్తున్నామని.గురుకులాల్లో డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు.గత పది సంవత్సరాలుగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజలు ఎంతగానో ఇండ్ల కోసం ఎదురు చూశారని కానీ ప్రజాప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే ఇండ్ల పత్రాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇండ్ల మంజూరు పత్రాలను అందుకుంటున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియచేశారూలబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు మహిళా సంఘాల ద్వారా అప్పు ఇప్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. లబ్ధిదారుల్లో ఎవరికైనా బ్యాంకు ఖాతాలు లేనట్లయితే తన సొంత ఖర్చులతో బ్యాంకు ఖాతాను తీసి ఇచ్చే విధంగా తోడ్పాటున అందిస్తానని పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల చెందిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలనుకుంటున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అభినందనలు తెలిపారుఅలాగే లబ్ధిదారులు ఎవరు ఎవరి కాళ్ళు మొగాల్సిన అవసరం లేదు ఏ ప్రభుత్వం ఏర్పడ్డ ప్రజల సంక్షేమం కోసం పనిచేయాల్సిన బాధ్యత వారి పైన ఉంటుంది కాబట్టి అమ్మలు అక్కలు అన్నలు ఎవరు కూడా ఎవరి కాళ్ల మొక్కకూడదని సీఎం రేవంత్ రెడ్డి గారిని ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని నాగరాజు గారు కోరారుగత ప్రభుత్వంలో హయాంలో పోలీస్ ఉద్యోగానికి ఎంపిక అయినా కూడా కొన్ని అనివార్య కారణాలవల్ల పోలీస్ శాఖ వారు తిరస్కరించగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేక జీవో తీసుకొచ్చే విధంగా కృషిచేసి గడ్డం శ్రీకాంత్ కు ఉద్యోగం వచ్చే విధంగా కృషి చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజుని కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారుగత 10 బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకున్న సొమ్ము అంతా సోషల్ మీడియాలో పెట్టి కాంగ్రెస్ పార్టీ మీద బుద్ధి జల్లే ప్రయత్నం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ నాటకాలు ఆడుతూ ఇప్పుడు కొత్తగా లిక్కర్ రాని అలియాస్ కవిత మళ్లీ తెలంగాణలో దోచుకునేందుకు జాగృతి అని మళ్ళీ తెర మీదికి వస్తున్నారు తస్మాత్ జాగ్రత్త తెలంగాణ ప్రజలు మీ మాటలు విని మోసపోవడానికి ఎవరు లేరు మా నాయకుడు రేవంత్ రెడ్డి ని విమర్శించే ముందు ఒకసారి నిన్ను నువ్వు ఆలోచించుకో కవిత తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని ఎవరు క్షమించరు అయ్యా బిడ్డ కలిసి ఆడుతున్న నాటకాలన్నీ ప్రజలందరూ గమనిస్తున్నారు మీ పార్టీకి పుట్టగతులు లేకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పిన కూడా మీకు సిగ్గు రావడంలేదన్నారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జెడ్పీ సీఈఓ, డిసివో, హౌసింగ్ పీడీ, ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## పోలీసులపై దాడి చేస్తే చర్యలు తీసుకోవడం తప్పా



పెదకాకాని(జనం రిపోర్టర్) : పోలీసులు చేసింది తప్పో.. కాదో.. నిర్ణయించేది కోర్టులు - పోలీసులకు సంబంధించి జగన్ వచ్చి రాజముద్ర వేస్తారా - అధికారంలో ఉన్నా.. లేకున్నా.. జగన్ వ్యక్తిత్వంలో తేడా లేదు - అధికారంలో ఉన్నప్పుడు జగన్ విధ్వంసం చేశారు - వైసీపీ అధ్యక్షుడిగా అశాంతి సృష్టించడానికి జగన్ ప్రయత్నం - జగన్ పాలనను కూకటివేళ్లతో పెకిలించి బంగాళాఖాతంలో కలిపారు - ప్రతిపక్ష హెూదా కోసం జగన్ యాచిస్తున్నారు - అర్హత, సంఖ్యా బలం లేకపోయినా ప్రతిపక్ష హెూదా కోరుతున్నారు జగన్ వైఖరి, మాటతీరు మారలేదు - జగన్‌పై 36 కేసులున్నాయి - జగన్ రూ.43 వేల కోట్లు దోచుకున్నారని సీబీఐ నిర్ధరించింది - ఓటు ద్వారా బుద్ధి చెప్పినా దోపిడీలు, అరాచకాలు చేస్తున్నారు - దోపిడీలు, అరాచకాలు చేస్తే బయటి దేశాల్లో ఉరి వేస్తారు - అధికారం కోల్పోయాక మరింత బాధ్యతాయుతంగా ఉండాలి : ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర

## పేకాట మోజులో గొలుసు దొంగగా మారి

### పోలీసులకు అడ్డంగా చిక్కి జైలు పాలైన వైనం

సుల్తానాబాద్పేకాట మోజులో డిగ్రీ విద్యార్థి అప్పుల పాలై దొంగగా మారి జైలు పాలయ్యాడు. తల్లిదండ్రులు కష్టపడి పిల్లలను చదివిస్తుంటే వారు చెడు వ్యసనాలకు బానిసలుగా మారి అప్పుల ఊబిలో కూరుకుపోయి అప్పులు తీర్చలేక ఏమి తోచని స్థితిలో దొంగలుగా మారి జీవితాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం లోని నీరుకుల్లా రహదారిలో మామిడి పండ్లు అమ్ముతున్న ఓ మహిళ మెడలోని పుస్తెల తాడును దొంగలించి పోలీసులకు అడ్డంగా దొరికి జైలు పాలయ్యాడు. ఓ డిగ్రీ విద్యార్థి సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం గట్టేపల్లి శివారు లోని ఓ మామిడి తోటను లీజుకు తీసుకున్న ఏలేని శ్రీనివాస్ తమ తోటలోనీ మామిడి పండ్లను శ్రీనివాస్ చెల్లి రామినేని రమ్య వయస్సు 28 మే 28న తోట సమీపంలో మధ్యాహ్నం అందాదా 3:30 గంటల సమయంలో విక్రయిస్తుండగా కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం

## చిగురుమామిడి మండల కేంద్రంలోని

## ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు..

### ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో, రాజీవ్ యువ వికాస పథకం ఎంపికలో అధికార పార్టీ నేతల జోక్యం తగదు. అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో ఎంపీడీవో వైఖరి పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం.సిపిఐ మండల కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగెల్లి లక్ష్మారెడ్డి,అందె స్వామి.




చిరుమామిడి (జనం రిపోర్టర్ ) కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని అర్హులైన పేదలను ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేయడంలో, రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికలో కూడా అధికార పార్టీ నేతల జోక్యం తగదని,అధికార పార్టీ నేతలకు అండగా నిలుస్తూ అర్హులైన వారిని ఎంపిక చేయడంలో ఎంపీడీవో వైఖరి సరిగా లేదని ఎంపీడీవో పై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని సిపిఐ చిగురుమామిడి మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి తెలిపారు. మంగళవారం సిపిఐ మండల సమితి కార్యాలయం అమరజీవి ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్ లో సిపిఐ నాయకులు విలేకరుల సమావేశం జరిగింది. విలేకరుల సమావేశంలో లక్ష్మారెడ్డి,స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నప్పటికీ అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కోసం గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు కాంగ్రెస్ పార్టీ నాయకులతో గ్రామ ప్రత్యేక అధికారితో వేసినప్పటికీ గ్రామసభలు నిర్వహించకుండా అధికారులు కాంగ్రెస్ నాయకులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీ వారికి అనుకూలమైన వారికే ఇండ్లు మంజూరు చేశారని, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయలేదని, అనేకమందికి సొంత ఇండ్లు కూడా లేక కిరాయి ఇండ్లలో ఉంటున్నప్పటికీ వారికి మంజూరు చేయకపోవడం దారుణమని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కూడా గ్రామాల్లో ఇండ్లు ఇప్పిస్తామని కొంతమంది దళారులు లబ్ధిదారుల నుండి డబ్బులు కూడా డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తుందని గ్రామాల్లో అధికారుల నియంత్రణ కొరబడిందని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం వల్ల గ్రామాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని,అనేకమంది దరఖాస్తులు చేసుకున్నప్పటికీ వాటి పరిశీలన కోసం గత వారం రోజులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి సెలక్షన్ల పేరుతో అర్ధరాత్రి దాకా మండల పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులను తన చాంబర్ లో కూర్చోబెట్టుకొని సెలెక్షన్ చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. లబ్ధిదారుల ఎంపిక కోసం ఒక జిల్లా స్థాయి అధికారి మండలంలో ఉన్న అధికారులు ఎంపిక చేయకుండా ఎంపీడీవో కాంగ్రెస్ నాయకులు ఎంపిక చేయడంపై అర్హులైన వారికి రాకుండా కాంగ్రెస్ అనుకూల వ్యక్తులకు మాత్రమే ఈ పథకం వర్తించే అవకాశం ఉంది అని, పార్టీలకతీతంగా జరగాల్సిన ఎంపికలో అధికార పార్టీ నేతల హస్తము ఉండడం సరైంది కాదని, లబ్ధిదారుల ఎంపికపై, ఎంపీడీవో వ్యవహార శైలి పై జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవో లకు ఫిర్యాదు చేస్తామని తీసుకోవాలని లక్ష్మారెడ్డి, స్వామి తెలిపారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి,మండల సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ, పైడిపెల్లి వెంకటేష్, రైతు సంఘం మండల కార్యదర్శి గోలి బాపురెడ్డి లు పాల్గొన్నారు.

### వాస్తవాలు ప్రశ్నిస్తే.. విమర్శల వేడి ఎందుకు..?

## కేంద్రంపై జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యలు




**హైదరాబాద్, :** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జగ్గారెడ్డి బీజేపీ నేతలపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ముఖ్యంగా రాహుల్ గాంధీపై లేనిపోని విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మీడియాతో మాట్లాడిన ఆయన, దేశ భద్రతపై ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ నిష్క్రియతను పరోక్షంగా ఎండగట్టారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ.. పాకిస్తాన్ మిలిటెంట్లు దేశంలోకి చొరబడి 26 మందిని కాల్చి చంపారని, కాశ్మీర్‌లోని పార్క్‌లో ఉగ్రవాదులు హింస సృష్టించేసరికి కేంద్ర ఇంటలిజెన్స్ ఏం చేస్తోంది? అని ప్రశ్నించారు. దేశంలో ఇటువంటి ఘటనలు జరుగుతుంటే ప్రధాని మోదీ రాహుల్ గాంధీ అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోగా, బీజేపీ నేతలు విమర్శలకు పాల్పడటం దుర్మార్గమని చెప్పారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లాంటి నేతలు రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. "మీరు నిద్రలో ఉండి విమర్శలు చేస్తే మేము చూస్తూ ఊరుకోం," అంటూ హెచ్చరించారు. "తప్పులు మీరు చేస్తే, ప్రతిపక్ష నాయకుడిపై నింద వేయడం సరికాదు," అని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో తలెత్తిన ఉద్రిక్తతల సమయంలో దేశ ప్రజలు ప్రధానమంత్రి మోడీ యుద్ధం చేస్తారని భావించారని జగ్గారెడ్డి అన్నారు. కానీ అకస్మాత్తుగా యుద్ధం ఆగిపోయిందని, ఈ ప్రకటనను మోదీ కాకుండా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేయడం విచారకరమని మండిపడ్డారు. "దేశప్రజలకి యుద్ధం ఆగిందని మోదీ చెప్పాల్సినప్పుడు ట్రంప్ చెప్పడమేంటో?" అంటూ ప్రశ్నించారు. ఇదే సందర్భంలో ఇందిరాగాంధీ అధికారంలో ఉన్న సమయంలో అమెరికా జోక్యాన్ని ఎలా తిరస్కరించిందో గుర్తు చేశారు. వాజ్‌పాయి జన్మదినం రోజున ప్రధాని మోదీ పాకిస్తాన్ వెళ్లడం, అక్కడ నవాజ్ షరీఫ్ తల్లి కాళ్లను మొక్కడం వంటి సంఘటనలను జగ్గారెడ్డి గుర్తుచేశారు. "ఇలాంటి సమయంలో మేమేంటన్నట్లు రాహుల్ గాంధీపై విమర్శలు చేయడం సరైంది కాదు," అని బీజేపీ నేతలను ఉద్దేశించి అన్నారు. బీజేపీ నేతలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై రాహుల్ గాంధీ వేసే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని, లేకపోతే విమర్శలు చేయడం మానుకోవాలి. వాస్తవాలు వెలికి తీయడమే కాంగ్రెస్ బాధ్యత. దాన్ని తప్పుగా చిత్రీకరించబోద్దని ఆయన వ్యాఖ్యానించారు.

## మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్ పైనే మా దృష్టి




**హైదరాబాద్, :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జపాన్ కిటాక్యూషు నగర ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర భవిష్యత్తు కోసం కొత్త అంతర్జాతీయ భాగస్వామ్యాలు ఎలా నిర్మించబడుతున్నాయో వివరించారు. "తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు, రాష్ట్ర పురోగతిని వేగవంతం చేయడం కోసం, కొత్త ప్రపంచ భాగస్వామ్యాలను ఏర్పాటు చేయడమే మా లక్ష్యం," అని సీఎం పేర్కొన్నారు. అప్రిల్‌లో జపాన్‌ను సందర్శించిన సమయంలో, కిటాక్యూషు నగర అభివృద్ధిని దగ్గర నుంచి పరిశీలించినట్లు ఆయన తెలిపారు. "ఎకో-టౌన్ మోడల్ నాకు గట్టిగా ప్రేరణనిచ్చింది. ఆ ప్రేరణతో హైదరాబాద్‌లో కూడా అలాంటి మోడల్‌ను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందడుగు వేస్తున్నాం," అన్నారు. ఈ దిశగా ఇప్పటికే అనేక జపనీస్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలపై తెలంగాణ ప్రభుత్వం సంతకాలు చేసింది. ఈ ఒప్పందాలు సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సున్నా ఉద్గారాల లక్ష్యం, పట్టణ ఆవిష్కరణలలో భాగస్వామ్యానికి పునాది కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కిటాక్యూషు-తెలంగాణ సహకార ఒప్పందంపై ఈ రోజు సంతకం చేయడం ఎంతో ఆనందంగా ఉంది," అని తెలిపారు. రాష్ట్రం ప్రస్తుతం మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై కేంద్రీకృత దృష్టితో పనిచేస్తోందని చెప్పారు. అలాగే, తెలంగాణ యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. "మా విద్యార్థులు జపనీస్ భాష నేర్చుకోవాలనే ఆసక్తి చూపుతున్నారు. జపాన్‌లో అవకాశాలను అన్వేషించాలనుకుంటున్నారు. మీ సహకారంతో వారికి జపనీస్ నేర్పించే అవకాశాలపై పని చేస్తాం," అన్నారు. ఇక హైదరాబాద్, కిటాక్యూషు మధ్య ప్రత్యక్ష విమాన కనెక్టివిటీ ఏర్పాటుకు కూడా ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం వెల్లడించారు. "మీ నగరం చూపిన నాయకత్వం అభినందనీయం. కిటాక్యూషు అభివృద్ధి నమూనా, తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. మన స్నేహం సుదీర్ఘంగా, అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నా," అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## బాబుగారూ.. సీఎంగా దశాబ్ధాల అనుభవం ఏం నేర్పింది..



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు దిగజార్చటంపై ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు. తన హయాం, చంద్రబాబు హయాంలోని పరిస్థితులను తెలుపుతూ ట్వీట్టర్ వేదికగా వివరాలను తెలియజేశారు. చంద్రబాబు గారూ.. సీఎంగా దశాబ్ధాల అనుభవం ఉందని చెప్పుకునే మీకు ఆ అనుభవం ఏం నేర్పింది? అని ప్రశ్నించారు. వైసీపీ ఐదేళ్ల హయాంలో తీసుకున్న అప్పులో మీరు ఇప్పటికే 44 శాతం తీసుకున్నారు అని వైఎస్ జగన్ ఆరోపించారు. కానీ, ఈ సంవత్సర కాలంలో ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయలేదు, ఎలాంటి అభివృద్ధి చేయలేదు అని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. కాగ్, మోస్పీ సంస్థలు సైతం మీ అసమర్థ, ఆర్థిక దుర్వినియోగాన్ని గణాంకాలతో సహా వాస్తవాలను వెల్లడించాయని ఆయన తెలియజేశారు.

## జూన్ 5న బిగ్ డే.. కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్



**హైదరాబాద్, :** కాళేశ్వరం కమిషన్ ముందుకు మాజీ సీఎం కేసీఆర్ జూన్ 5న విచారణకు హాజరుకానున్నారు. కేసీఆర్ కమిషన్ హాజరు సందర్భంగా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. అమెరికా నుంచి రేపు కేటీఆర్ హైదరాబాద్‌కు రానున్నారు. జూన్ 5న ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు ప్రభాకర్ రావు హాజరుకానున్నారు. ఇదే రోజు తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ఎన్‌డీఎస్‌ఏ నివేదకపై నిర్మాణ సంస్థపై చర్యకు ఆమోదం తెలుపనుంది కేబినెట్. ఈ సమావేశంలో కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణకు కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. అయితే, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులు అందజేసింది.

# మళ్లీ కరోనా వైరస్ మెల్లగా విజృంభిస్తోంది



విశ్వమంతా విషపూరితమైన యుద్ధోన్మాద గాలుల నడుమ ఊపిరి సలపనంత ఉద్వేగం వీస్తోంది. మన శ్వాసలో భయం మళ్లీ ఊపిరి పీలుస్తోంది. ఛిద్రమౌతున్న మానవ హక్కులు, ఆకలి కేకలు ఒకవైపు, కుల మతాల వర్ణ వివక్ష, యుద్ధ కాంక్ష ఇంకోవైపు, నిరుద్యోగం, పేదరికం, వాతావరణ కాలుష్యం వంటి అనేక రుగ్మతలు మానవాళిని చుట్టుముట్టి, ఊపిరి సలపనివ్వని విపత్కర పరిస్థితిలో 'మళ్లీ కరోనా' మహమ్మారి కోరలు చాస్తోంది. శతాబ్దాలుగా మానవజాతి మనుగడను ప్రశ్నించి, సవాల్ చేసిన మహమ్మారులు చరిత్ర పుటల్లో ఎన్నో వున్నాయి. సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించిన ఈ కాలంలోనూ మానవాళిని వణికించింది కరోనా. ఇది మన సామాజిక, ఆర్థిక వ్యవస్థలను, వైద్య రంగాన్ని సవాల్ చేసిందంటే అతిశయోక్తి కాదు. 'ఒక మనిషిని నాశనం చేయవచ్చు, కానీ ఓడించలేరు' అంటారు 'ది ఓల్డ్ మ్యాన్ అండ్ ది సీ' నవల రచయిత ఎర్నెస్ట్ హెమింగ్వే. కరోనా మళ్లీ వచ్చిందని ఆందోళన పడేకంటే, గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో పాటు, అప్రమత్తత, జాగ్రత్త, పరిశుభ్రత అనే ఆయుధాలతో దీన్ని ఎదుర్కోవాలి. 'చెవి పెట్టి విన్నావా ఎప్పుడైనా/ అదుపు తప్పిన మనిషి మనుగడలో/ మార్పు కోసం వచ్చిన కుదుపే కదా కరోనా' అంటాడో కవి. ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ మళ్లీ మెల్లగా విజృంభిస్తోంది. దేశవ్యాప్తంగా కరోనా కేసులు వెలుగు చూస్తున్నాయి. రాష్ట్రంలోనూ కరోనా కలకలం మొదలైంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో అత్యధికంగా ఎన్‌బి.1.8.1, ఎల్ఎఫ్.7 వేరియంట్లు వున్నట్లు నిపుణులు గుర్తించారు. అయితే, గతంలో మాదిరిగా ఆక్సిజన్ లెవల్స్ పడిపోవడం, ఆయాసం, నీరసించిపోవడం వంటి లక్షణాలు ఇప్పుడు లేవు. 'ఈ వేరియంట్లు అంత ప్రమాదకరమైనవి కావని, అయినప్పటికీ అప్రమత్తంగా వుండాలని' నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, కొత్తగా వచ్చే ఈ కరోనా తీవ్రమైనదో, సాధారణమైనదో ఇప్పుడే చెప్పలేము. గత కోవిడ్ సమయంలో వ్యాక్సిన్‌ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వున్నాయని ఆస్ట్రాజెనెకాయే ఒప్పుకోవడంతో, కోవిషీల్డ్ వ్యాక్సిన్ వేయించుకున్న వారు కేసులు వేసిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీలు, ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజాధనం దోచేశారనే వార్తలూ వచ్చాయి. ఈ క్రమంలో మళ్లీ కరోనా విజృంభిస్తోందన్న వార్తలు ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు వేవ్‌లలో సాగిన మహోత్పాతం పీడకలగా వెంటాడుతున్న తరుణంలో రోగ విస్తృతి, ప్రభావం, నివారణ వంటి విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి దాపరికం లేకుండా ప్రజలకు భరోసా యివ్వాలి. 'అంధకారాన్ని చూస్తే భయమేస్తుంది, వెలుతురుని చూస్తే ఆశ నిండుతుంది' అంటారో రచయిత. రెండు వేవ్‌ల నుంచి పొందిన గుణపాఠం.. ఒక అనుభవంగా మన ముందు నిలిచే వుంది. మళ్లీ కరోనా వచ్చిందని భయపడేకంటే అప్రమత్తత, సంకల్ప బలంతో మరోసారి కరోనాపై విజయం సాధించడానికి సంసిద్ధులు కావాలి. 'ఘోరమైన కష్టాలు మనల్ని మలుపు తిప్పుతాయి, కానీ వాటిని అధిగమించే మన ధైర్యమే మన నిజమైన బలం' అంటారు 'గాన్ విత్ ది విండ్' నవలా రచయిత్రి మార్గరెట్ మిచెల్. ఒకానొక కాలంలో ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణింపబడి, ఎన్నో ప్రాణాలను బలితీసుకున్న కలరా నిర్మూలన జ్ఞాపకాలను తన మూలాల్లో నిలుపుకొని, సజీవ చిత్రంగా మన ముందు నిలిచిన చార్మినార్ లాగే, రెండు వేవ్‌లలోనూ ప్రాణాలను బలిగొన్న కరోనా జ్ఞాపకాలు, ఈ నేలపై పచ్చబొట్టుగా ముద్రితమైన నెత్తుటి పాదాల గురుతులు ఇంకా పచ్చిగానే వున్నాయి. మట్టి చరిత్ర ఆనవాళ్ల సాక్షిగా, మనిషి ఎన్ని భయోత్పాతాలను అధిగమించలేదూ, ఎన్ని ప్రాణాంతక వ్యాధుల గొలుసుకట్టు తెంపలేదు. ఒక వేదన నుంచి, ఒక ఉత్పాతం నుంచి ఉదయించిన వేకువగా వజ్ర సంకల్పంతో మనిషి నిలబడాలి. జీవితంలో ఎదురయ్యే ప్రతి విపత్తూ మనం ఎలా స్పందించామనే దానిపైనే ఆధారపడి వుంటుంది. ప్రగతికి నూతన వారధి నిర్మిస్తూ, అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్న మనిషి కరోనాకు చరమగీతం పాడటంలోనూ అప్రమత్తుడేనని నిరూపించాల్సిన సమయం ఇది.

# విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలంటే.. కనీసం ఇంత బడ్జెట్ కేటాయించాల్సిందే!




NEP--2020 ద్వారా 'నిపుణ్ భారత్' కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా 'ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ' పేరుతో జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి ఆధ్వర్యంలో కనీస సామర్థ్యాల పెంపుతో పాటు అభ్యసన ఫలితాలు రాబట్టడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి. పలు రాష్ట్రాలు వీటిని అనుసరిస్తూనే ఆయా రాష్ట్రాలకు అనుగుణంగా ప్రత్యేకంగా, అదనంగా మరి కొన్నింటిని జోడించుకుంటున్నాయి. ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీలో గణితం, భాషా పరిజ్ఞానాన్ని పరీక్షించడంతో పాటు ఇప్పుడు పరిసరాల విజ్ఞానాన్ని కూడా మూల్యాంకనం చేయనున్నారు. అంతేకాకుండా దీనికి కృత్రిమ మేధను జోడించి గణితంలో, భాషా పరిజ్ఞానంలో పిల్లల్లో మరింత ఆసక్తిని పెంపొందించే ఉద్దేశ్యంతో సాంకే తిక సాధనాలను రూపకల్పన చేశారు. ఐటీ హబ్‌గా ఆవి ర్భావం చెందుతున్న తెలంగాణ దేశంలోనే ముందు వరు సలో ఉందని, పలువురు నిపుణులు పేర్కొంటున్నారు.

ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి. తరగతి గదిలో బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు కాలానుగుణంగా సాంకే తిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులను ఆకళింపు చేసుకొని ఎప్పటి కప్పుడు నవీకరణ చెందవలసిన ఆవశ్యకత ఉన్నది. అందుకే వారికి బోధనలో సరికొత్త మెలకువలను, బోధనకు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించడంతో పాటు నూతన వ్యూహా లకు పదును పెట్టడానికి గాను తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ(ఎస్సీఈఆర్టీ) నిత్యం ఉపాధ్యాయ లోకాన్ని సన్నద్ధం చేస్తున్నది. అందులో భాగంగానే పాఠశాలలు ప్రారంభం కావడానికి ముందే వేసవికాలంలో వృత్యంతర శిక్షణకు శ్రీకారం చుట్టింది.

### కనీస సామర్థ్యాల పెంపు కోసం..

ప్రాథమిక స్థాయి పిల్లలకు గట్టి పునాది వేయాలనే ఆశయంతో

### ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా..

యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్(అసర్) అనుసరించి దేశంలో తెలంగాణ రాష్ట్రం విద్యా ప్రగతి నివేదికలో అట్టడుగు స్థాయిలో ఉన్నప్పటికీ.. కరోనా తర్వాత దేశంలోని వివిధ రాష్ట్రాల నివేదికల్ని పరిశీలిస్తే గతంతో పోలిస్తే విద్యా ప్రగతి 6 శాతం వృద్ధి చెందినదని నివేదిక పేర్కొనడం విశ్లే షకుల్ని సైతం ఆశ్చర్యపరిచింది. దీనికి ప్రధాన కారణం ఉపాధ్యాయులకు నిరంతరం అందిస్తున్న శిక్షణే అని తేట తెల్లమైంది. కానీ కేవలం శిక్షణ ద్వారా మాత్రమే విద్యా ప్రగ తిలో అనుకున్న స్థాయిని అందుకోలేమని దానికి ప్రభు త్వం కూడా నిర్మాణాత్మక చేయూత అందించవలసి ఉన్న దని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. కొన్ని పాఠ శాలలు ఉపాధ్యాయ కొరతను ఎదుర్కొంటుండగా మరికొన్ని పాఠశాలలు విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయి. మరో పక్క బహుళ తరగతి బోధన, బహుళ స్థాయి బోధన ఒక సవా లుగా నిలుస్తున్నది. దీన్ని అధిగమించడానికి విద్యార్థులు తక్కువ నమోదు ఉన్న పాఠశాలలను సమీప పాఠశాలలో విలీనం చేసి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు అనే కోణాన్ని ఆవిష్కరించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయా లని విద్యాభిమానులు కోరుకుంటున్నారు.

### కనీసం 20 శాతం కేటాయిస్తే..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014-15 బడ్జెట్‌లో 10.89 శాతం నిధులు విద్యకు కేటాయించారు. ఆ తరువాత ప్రతి సంవత్సరం ఆ కేటాయింపు తగ్గించుకుంటూ గత బడ్జెట్ నాటికి 7.6 శాతానికి కుదించబడింది. ఇది చాలా విచారకరం, బడ్జెట్లో విద్యకు కేటాయింపు పెంచడం ద్వారా ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచవచ్చు. ఆహ్లాదకర, ఆకర్షణీయ వాతావరణాన్ని పాఠశాలలో నిర్మాణం చేయవచ్చు. తద్వారా సమాజాన్ని భాగస్వా మ్యం చేయవచ్చు. ప్రభుత్వ విద్యను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలంటే బడ్జెట్‌లో విద్యకు 30 శాతం నిధులు కేటాయిం చాలని అలా కాకున్నా కనీసం 15 శాతం నుంచి 20శాతంవరకు కేటాయించాలనివిశ్లేషకులుఅభిప్రాయపడుతున్నారు.

# ఏఐ సైన్స్ ఫిక్షన్ కాదు.. దాని చుట్టూనే యావత్ ప్రపంచం

"ఏఐ ని పిలవడం అంటే పిశాచాన్ని పిలిచినట్టే" అని ఎలాన్ మస్క్ అన్నప్పుడు, అతని హెచ్చరిక మన భవిష్యత్తుపై ఒక తీవ్ర మైన ప్రభావాన్ని చూపింది. కానీ ఈ హెచ్చరికలను లక్ష్యపెట్టకుండా ఏఐ అనే శక్తి ఇప్పటికీ మానవాళిని ఆకర్షిస్తూ ముందుకు దూసుకుపోతోంది. మన ఫోన్‌లోని వాయిస్ అసిస్టెంట్ల నుంచి, డ్రైవర్ లేకుండా నడిచే కార్ల వరకూ, ఈ ఏఐ సైన్స్ ఫిక్షన్ కాదని స్పష్ట మైంది. గూగుల్, ఫేస్‌బుక్ వంటి "డేటా ఆధారిత" దిగ్గజ సంస్థలు ఈ రంగంలో మరింత వేగంగా దూసుకుపోతున్నాయి. ఈ వేగవంతమైన మార్పును అర్థం చేసుకోవడానికి మనం కొత్త రకమైన అక్షరాస్యతను, అంటే "%ూ×% లిటరసీ"ని మన పాఠశాలల్లో, ఉన్నత విద్యాసంస్థల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇప్పుడు ఏఐని ఉపయోగించని రంగం అంటూ ఏదీ లేదు. విద్యా, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, క్రీడలు, సంగీతం, వినోదం, రవాణా, ఆటోమొబైల్, యుద్ధ రంగం ఇలా అన్ని చోట్లా కృత్రిమ మేధ అత్యంత వేగంగా విస్తరిస్తోంది. ఇకపై ఏఐ వాడకం గురించి తెలియని వారు అనాగరిక జనాభాలో చేరిపోతారు.




### ఏఐ లిటరసీ అత్యవసరం!

ఏఐ అంటే కేవలం యంత్రాలు పని చేయడమే కాదు. అవి మానవ బుద్ధిని అనుకరిస్తూ, నేర్చుకుంటూ, సమస్యలను పరిష్కరిస్తూ పని చేస్తాయి. ఎలాన్ ట్యూరింగ్ నమూనాలో మానవులతో సమానంగా మాట్లాడగల చాట్‌బాట్లు, సమర్థంగా లక్ష్యాలను చేరుకునే రేషనల్ ఏజెంట్లు మొదలైనవి అన్నీ ఏఐ పరిమితులను విస్తరించాయి. కానీ ఈ శక్తి అనేక సవాళ్లను కూడా తీసుకొచ్చింది. ఓపెన్ ఏఐ 03, గూగుల్ జెమిని - 2.5 వంటి తాజా మోడల్స్ నూతన దిశగా దూసుకుపోతున్నాయి. వెబ్‌లో తాము శోధించి, కోడ్ రాసి, గ్రాఫ్‌లు రూపొందించి, వివిధ మాధ్యమాలను కలిపి మంచి ఫలితాలను ఇస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఏఐ లిటరసీ మనకు అత్యవసరం. ఇది కేవలం టెక్నాలజీని ఉపయోగించడమే కాదు. దాని వెనుకున్న విధానాలను కూడా అర్థం చేసుకోవడం. వాటి పరిమితులను గుర్తించడం కూడా అవసరమే. కనుక, ఏఐ సామాజిక ప్రభావాలను, మానవ హక్కులపై దాని ప్రభావాన్ని విశ్లేషించ గలగడం కూడా ముఖ్యమే. వ్యక్తిగత డేటా భద్రత, సమాచారం వాస్తవికత, నైతికత ఇవి అన్నీ ఈ అక్షరాస్యతలో ఇమిడి ఉన్న భాగాలే..




### ఏఐ చుట్టూ యావత్ ప్రపంచం

ఇప్పుడు ప్రపంచం మొత్తం ఈ కృత్రిమ మేధ చుట్టూ తిరుగుతోంది. ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్, అమెరికా, చైనా మొదలైన అభివృద్ధి చెందిన దేశాలన్నీ తమ జాతీయ విద్యా విధానంలో ఏఐ నైపుణ్యాలను తమ విద్యార్థులకు నేర్పించే పనిలో పడ్డారు. భవిష్యత్ విద్యా వ్యూహాల్లో విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నాయి. యునెస్కో, ఐ.ఎఫ్.ఎల్.ఏ వంటి సంస్థలు కూడా ఏఐని అర్థం చేసుకునే సామర్థ్యాలను తమ దేశ ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలని ప్రణాళికలు వేస్తున్నాయి. మూడవ ప్రపంచ దేశాలు ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా వంటి దేశాలు కూడా ఈ మార్గాలను వేగంగా అనుసరించే పనిలో నిమగ్నమై ఉన్నాయి. అయితే ఈ కార్యక్రమాలలో లైబ్రరీలు కీలక పాత్ర పోషిస్తాయి. డేటా నిర్వహణలో, సమాచార సేకరణ పరిజ్ఞానంలో నిపుణులైన లైబ్రేరియన్లు సామాజికంగా బాధ్యతగల ఏఐ వినియోగాన్ని ప్రోత్సహించడంలో మార్గనిర్దేశకులవుతారు. ఫేక్ న్యూస్‌ను నివారించటం, "ఆల్గోరిథమిక్ బైయాస్" వంటి సమస్యలను ప్రజలకు వివరించి, వారికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించటంలో గ్రంథాలయాలు సమర్థవంతంగా ఉపయోగపడతాయి.

### ఏఐ శాపం కాదు.. శ్రేయోమార్గం

ఇప్పుడు ఏఐ మానవునికి నమ్మదగిన సహచరిగా మారుతోంది. ఇది సాధారణ పరికరంగా కాకుండా, సమాచారాన్ని విశ్లేషించి, దాని ఆధారంగా చర్యలు తీసుకునే శక్తిగా రూపాంతరం చెందుతోంది. ఇలాంటి శక్తిని సమర్థవంతంగా, నైతికంగా ఉపయోగించాలంటే, మనం కృత్రిమ మేధ అక్ష రాస్యతను కొత్త తరానికి మూలాధారంగా అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడు మాత్రమే మనం ఈ శక్తిని శాపంగా కాక, శ్రేయస్కర మార్గంగా మార్చగలుగుతాం.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com